



# ఖైదీలకు అన్ని వసతులు కల్పించాలి

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ షమీం అక్తర్


నల్లగొండ వార్త




నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 26, ఏప్రిల్ 2025 | 16 పేజీలు






# ధనార్జనే ధ్యేయం

## అర్హత లేకున్నా డాక్టర్లుగా చలామణి

వైద్యులు దేవుడితో సమానం. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడటమే వైద్య వృత్తి ధ్యేయం. నేటి సమాజంలో వైద్య వృత్తికి ఎంతో గౌరవం ఉంది. డాక్టర్లు సూచించిన వాటిని తూచా తప్పకుండా రోగులు పాటిస్తుంటారు. డాక్టర్లు చెప్పిన విషయాలను పెడచెవిన పెట్టకుండా అమలు చేస్తారు. లేనిపక్షంలో ఇబ్బందులు ఎదుర్కొంటామని భయంతో ప్రజలు డాక్టర్ల సూచనలకే అధిక ప్రాధాన్యత ఇస్తారు. కానీ అందుకు భిన్నంగా సూర్యాపేటలో అర్హత లేకున్నా డాక్టర్లుగా చలామణి అవుతున్న వారి బాగోతం తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం తనిఖీల్లో బట్టబయలైంది. ధనార్జన ధ్యేయంగా ఆసుపత్రులను స్కానింగ్ సెంటర్లను ఏర్పాటు చేసుకున్నట్లు తనిఖీల్లో స్పష్టత వచ్చింది. వారం రోజులుగా సూర్యాపేట పట్టణంలో మెడికల్ కౌన్సిల్ బృందం సభ్యులు ఆరోపణలు వచ్చిన ఆసుపత్రులపై తనిఖీలు ప్రారంభించారు.

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

ఎట్టకేలకు పలు ఆసుపత్రులలో అర్హత లేకుండానే వైద్యం చేస్తున్నారని తనిఖీల్లో తేలింది. దీంతో నకిలీ డాక్టర్ల బాగోతం ఒక్కటొక్కటిగా బయటపడుతుంది. నకిలీ డాక్టర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. సూర్యాపేటలో వారం రోజుల క్రితం ల్యాబ్ టెక్నీషియన్ ఒక ఆసుపత్రిలో డాక్టర్ గా చలామణి అవుతున్న విషయాన్ని మెడికల్ కౌన్సిల్ బృందం గుర్తించింది. తిరిగి గురువారం సూర్యాపేటలో మరోసారి తనిఖీలు చేయగా మరో నలుగురు డాక్టర్ల వ్యవహారము బయటపడింది. దశాబ్ద కాలం పైచిలుకుగా అర్హత లేకపోయినప్పటికీ సూర్యాపేటలో నిర్వహిస్తున్న ఓ స్కానింగ్ సెంటర్ బాగోతాన్ని గుర్తించారు. సదరు సెంటర్ ను నిర్వహిస్తున్న వ్యక్తి రేడియాలజిస్టా చలామణి అవుతున్నట్లు గుర్తించారు. తనిఖీ బృందం సభ్యులు సర్టిఫికెట్లను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ వివరాలు చూశారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు


2 లో..


- మెడికల్ కౌన్సిల్ బృందం తనిఖీలు
- నకిలీ డాక్టర్ల గుర్తింపు
- అవసరం లేకున్నా పరీక్షలు
- తనిఖీల్లో బయటపడ్డ వాస్తవాలు
- తనిఖీల నివేదిక కలెక్టర్‌కు అందజేత




4వ పేజీలో..


# భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూభారతి

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్**

మునగాల ఏప్రిల్ 25 ప్రభాతవార్త

రైతులు భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూ భారతని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిభూ భారతి చట్టం 2025 అవగాహన సదస్సు ను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణిలో చాలా సమస్యలు పరిష్కారం కాలేదని రైతులు ఆందోళనలో ఉన్నారని అన్నారు. పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన భూభారతి తొలుత 4 మండలాలో పైలెట్



# ధరణి గ్రీవెన్స్.. బుట్టదాఖలేనా?

## తప్పు ఎవరిది.. శిక్ష ఎవరికో ..?

భువనగిరి, ప్రభాతవార్త :

ధరణి చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకుని రెవెన్యూ శాఖలో పనిచేసే కొంతమంది సిబ్బంది అడ్డగోలు రికార్డులకు తెర లేపారు. తప్పు చేసింది ఒకరైతే .. శిక్ష అనుభవించేది మరొకరు అన్న చందంగా రెవెన్యూ సమస్యలు తయారవుతున్నాయి. చట్టంలోని లొసుగుల

- ఆర్ఎస్ఆర్‌లో పెరిగిన విస్తీర్ణం సరిచేసేదెన్నడో
- బాధితులకు ఉపశమనం ఇప్పట్లో లభించేనా
- పెరిగిన విస్తీర్ణంతో అందని రైతు భరోసా
- సమస్య పరిష్కారం కాక ఆందోళన చెందుతున్న అన్నదాతలు
- భూభారతిలో అయినా పరిష్కారం దొరికేనా ?


2 లో..




# సమర్థవంతంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు**

భువనగిరి ,ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

రాజీవ్ యువ వికాస పథకాన్ని సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం..హనుమంతరావు. ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్లో రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై బ్యాంకర్లతో కలసి జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.


వివరాలు 16 లో..


ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రాజీవ్ యువ వికాసం పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. జిల్లాలో బ్యాంకు లింకేజీ ద్వారా 7042 యూనిట్లకు రూ. 113.33

# ధనార్జనే ధ్యేయం

**(మొదటి పేజీ తరువాయి..)**

స్కానింగ్ సెంటర్ రెన్యువల్ చేసిన వివరాలను తనిఖీ బృందం సభ్యులు పరిశీలించగా గుడ్డిగా రెన్యువల్ చేసినట్లు తేలింది. ఇదే స్కానింగ్ సెంటర్లో మరొకరు డాక్టర్ గా చలామణి అవుతుండగా రిజిస్ట్రేషన్ పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ ఉన్నట్లు తేలింది. తెలంగాణ రిజిస్ట్రేషన్ లేకపోవడంతో పరిస్థితులను గమనించిన వారు వెంటనే స్కానింగ్ సెంటర్ బోర్డు మార్చేశారు. అదేవిధంగా పట్టణంలో ఒక కార్డియాక్ కేర్ సెంటర్ ను కూడా మెడికల్ కౌన్సిల్ తనిఖీ బృందం సభ్యులు వారం రోజుల క్రితం తనిఖీ చేశారు. డాక్టర్ లేకుండానే ల్యాబ్ టెక్నీషియన్ వైద్యం అందిస్తున్నట్లు గుర్తించారు. దీంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆసుపత్రిని సీజ్ చేశారు. ధనార్జన లక్ష్యంగా పనిచేస్తున్నారే తప్ప ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నామని విషయాన్ని గుర్తించడం లేదు. దీంతో అన్ని కోణాల్లో విచారణ చేసిన మెడికల్ కౌన్సిల్ సభ్యులు విచారణ చేసి తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. కొందరు డాక్టర్లు ఆర్ఎంపీలను తమ వైపు తిప్పుకొని రోగులను ఆసుపత్రులకు తీసుకొచ్చేలా చేస్తున్నారు. కమిషన్లు ఆర్ఎంపీలకు ఎరచూపి అర్హత లేకపోయినప్పటికీ డాక్టర్లుగా చలామణి అవుతూ వైద్యం చేస్తూ డబ్బు సంపాదిస్తున్నారు. అదేవిధంగా పట్టణంలో ఒక ఆసుపత్రిలో డాక్టర్ లేకుండానే మేనేజ్మెంట్ ఆసుపత్రి నిర్వహిస్తూ ఉండటము తనిఖీల్లో బయటపడింది. ఆస్పత్రి నిర్వాహకులకు సంబంధించిన ఒక వ్యక్తిని డాక్టర్ గా చూపించటము గమనించదగ్గ విషయం. మరో ఆసుపత్రిలో చదువుకున్న కోర్సు ఒకటైతే జనరల్ ఫిజీషియన్ అవతారం ఎత్తి సర్జరీలు చేస్తున్న విషయం కూడా మెడికల్ కౌన్సిల్ సభ్యులు గుర్తించారు. సదరు ఆసుపత్రిలో ఎలాంటి అనుమతి లేకుండా అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా అందులో పని చేస్తున్న రేడియాలజిస్ట్ సైతం ఆంధ్ర ప్రదేశ్ లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు స్పష్టత వచ్చింది. అదేవిధంగా పట్టణంలో ఒక ప్రైవేటు ఆసుపత్రి నడుపుతున్న డాక్టర్ సర్టిఫికెట్ గడువు ముగిసినప్పటికీ రెన్యువల్ చేయకుండానే హాస్పిటల్ నిర్వహిస్తున్న విషయాన్ని కౌన్సిల్ సభ్యులు గుర్తించారు. తనిఖీల్లో ఒక్కటొక్కటిగా బయటపడుతుండడంతో మెడికల్ కౌన్సిల్ సభ్యులు ఆశ్చర్యపోయారు. తనిఖీల్లో పలు విస్తూ పోయే నిజాలు బయటపడ్డాయి. జిల్లా కేంద్రంలో పదుల సంఖ్యలో నకిలీ డాక్టర్లు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఆసుపత్రులలో స్కానింగ్ సెంటర్లలో చేసిన తనిఖీల నివేదికలను కలెక్టర్కు అందజేశామని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ నరేష్ కుమార్ విలేకరులకు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులను నడుపుతున్న వారికి నోటీసులు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో డాక్టర్ నరేష్ కుమార్ తో పాటు డాక్టర్ రాజీవ్, డాక్టర్ అరుంధతి, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఆనంద్, డాక్టర్ పుర రామ్మూర్తి యాదవ్, డాక్టర్ గంటా దయాకర్ రెడ్డి, డాక్టర్ రమేష్ నాయక్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ యశ్వంత్ రెడ్డి తనిఖీల్లో పాల్గొన్నారు. వాస్తవంగా డాక్టర్ కోర్స్ పూర్తి చేయగానే సరిపోదు. ఎస్ఎంసి, ఎంసీఏ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటే వారు పరిశీలించి సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాతే ప్రాక్టీస్ ప్రారంభించాలి. నిబంధనలను పక్కకు పెట్టి భవనాలను అద్దెకు తీసుకొని క్లినిక్ లు పెడుతున్నారు. వచ్చిరాని వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా సుమారు 4, 100 పైగా ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నాయి. ఇందులో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్ లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, దంత వైద్యశాలలు, ఈ ఎన్ టి, ప్రైవేట్ క్లినిక్లు ఉన్నాయి. ఒక్క సూర్యపేట జిల్లా కేంద్రంలోని సుమారు 160 నుంచి 170 వరకు ప్రైవేట్ ఆసుపత్రి లుఉన్నట్లు సమాచారం. కొన్ని ఆసుపత్రులకు, క్లినికులకు, స్కానింగ్ సెంటర్లకు అనుమతులు లేకపోవడంతోనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. వారం రోజులుగా తనిఖీలలో ఎన్నో వాస్తవాలు బయటపడ్డాయి. వైద్య కోర్సులు పూర్తి చేసిన తర్వాత నిబంధనల ప్రకారం అనుసరించాల్సిన పద్ధతులను అమలు చేయకపోవడంతోనే ఆసుపత్రులలో తనిఖీలు చేయాల్సిన పరిస్థితి నకిలీ డాక్టర్లను గుర్తించే పరిస్థితి నెలకొంది. పలు ఆస్పత్రులలో బోర్డుపై ఒక డాక్టర్ పేరు ఉంటే వైద్యము మరో డాక్టరు చేస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఫీజులు కూడా పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రక్త, మూత్ర పరీక్షల తోపాటు స్కానింగ్ అవసరం లేకపోయినా చేయిస్తున్న సంఘటనలు దర్శనమిస్తున్నాయి. ఎందుకు బిల్లులు కూడా పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ సమస్యలన్నింటిపై ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఒకవైపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మరోవైపు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు తనిఖీలు చేపట్టి వాస్తవాలను బయటికి రా పట్టాల్సి న పరిస్థితి నెలకొంది. తనిఖీల నివేదికలను కలెక్టర్కు అందజేసిన నేపధ్యంలో జరగబోయే పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే.

# ధరణి గ్రీవెన్స్ బుట్టదాఖలేనా ?

**(మొదటి పేజీ తరువాయి..)**

ఫలితంగా చోటుచేసుకున్నా .. అక్రమ వ్యవహారాలకు బాధ్యులకు బదులుగా అమాయకులు బలవుతున్న సంఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. భూ వివాదాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పొంతన లేని నివేదికలు తయారు చేసి ఆర్ఎస్ఆర్లో విస్తీర్ణం పెరగడానికి కారణం అయిన అధికారుల సిబ్బందికి బదులుగా ఆపరేటర్లపై క్రమశిక్షణ వేటు పడుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇటీవల కొన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో పనిచేస్తే రెవెన్యూ సిబ్బంది ధరణి పోర్టల్లోని లిటిగేషన్లనే కలెక్షన్లుగా మార్చుకుంటూ తప్పుడు రికార్డులను సృష్టిస్తూ దర్జాగా పట్టాలను మార్పిడి చేస్తున్నారని జిల్లా కలెక్టర్కు అనేక ఫిర్యాదులు వెళ్తూనే ఉన్నాయి. గుండాల తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసే ఒక రెవెన్యూ ఉద్యోగి క్షేత్రస్థాయిలోకి సంబంధిత అధికారులు వెళ్లి విచారణ చేయకుండా కార్యాలయంలోనే కూర్చో బెట్టి పెద్ద మొత్తంలో బేరసారాలు కుదుర్చుకుని చనిపోయిన వ్యక్తుల భూములను వారసులుగా సృష్టించి పట్టాల మార్పిడి చేసిన వ్యవహారం జిల్లా అధికార యంత్రాగానే కుదిపేసింది. ఈ సంఘటనపై ఇక్కడ పనిచేసే ధరణి ఆపరేటర్పై తక్షణమే చర్యలు తీసుకున్నా ... భూములకు సంబంధం లేని వారసులను సృష్టించి నివేదికలు తయారు చేసి పాత రికార్డుల్లో ఇతర వ్యక్తుల పేరు మీద ధరణి పోర్టల్లో భూములు మార్పులు జరిగేలా జిల్లా ఉన్నతాధికారులను తప్పుదారి పట్టించిన అధికా రులపై నేటికి చర్యలు తీసుకోకుండా జరుగు తున్న జాప్యంపై అనేక అనుమానాలు తావి స్తున్నాయి. రెవెన్యూ శాఖలో పనిచేసే తహసి ల్దార్నే తప్పుదారి పట్టించి రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న సదరు శాఖ సిబ్బందిపై చర్యలు తీసుకోకుండా వెనుకేసుకుని వస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగి రిగుట్ట మండలం పరిధిలోని కొంతమంది రైతుల కు సంబంధించిన భూములను పట్టాదారులకు సంబంధం లేకుండానే రికార్డులు మార్పిడి చేశా రని కొంతమంది రైతులు జిల్లా కలెక్టర్కు ఫిర్యా దులు చేస్తే ప్రత్యేక విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా ఆర్డీవోను నియమించినా నేటికి సదరు భూముల అక్రమాల వివరాలు నిగ్గు తేలలేదు. టీబీ నగర్ మండలంలో వెంచర్ భూములను తిరిగి పట్టాభూములుగా మార్చేలా నివేదికలు పంపించారని వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా కలెక్టర్ అక్కడి తహసీల్దార్ను సస్పెండ్ చేశారు. ఒక మండలంలో రెవెన్యూ అధికారులు తప్పు చేస్తే తక్షణమే అక్రమార్కులపై కొరడా దెబ్బలు పడుతుంటే మరికొన్ని మండ లాల్లో మాత్రం అధికారులు కళ్ళు బైర్లు కమ్మేలా తప్పుడు రికార్డులు సృష్టిస్తూ జిల్లా అధికార యంత్రంగానే కుదిపేసే తరహాలో తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవడంలో జరుగుతున్న జాప్యంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక సర్వే నెంబర్లో ఉండాల్సి న భూ విస్తీర్ణానికి అదనంగా సెంటు భూమి నమోదు అయితే చాటు సదరు సర్వే నెంబర్లలోని రైతులందరికి రైతు భరోసా నిధులు అందకుండా పోయిన సంఘటనలు యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేకం ఉన్నాయి. పెరిగిన విస్తీర్ణాన్ని సరి చేయాలంటూ ధరణి పోర్టల్ ద్వారా ధరఖాస్తులు చేసుకున్నా... ఆర్జీలకు పరిష్కారం నోచుకోక పోతుండడంతో నిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. పెరిగిన విస్తీర్ణాన్ని సరిచేయకపోతే వాస్తవంగా భూములు చెందాల్సిన రైతులు ధరణి పోర్టల్లో ఎన్ని గ్రీవెన్స్ ఆర్జీలు పెట్టుకున్నా తిరస్కరణకే గురవు తున్నాయి తప్ప సమస్యలకు పరిష్కారం లభిం చడం లేదు. మరికొన్ని గ్రామాల్లో సర్వే నెంబ ర్లకు సంబంధం లేని వ్యక్తులకు దర్జాగా ధరణి ఆన్లైన్ పహనీల్లో భూముల రికార్డులు పొందు పరచడంతో దర్జాగా పట్టాదారు పాస్ పుస్త కాలు పొంది బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందుతున్న దాఖలాలు లేకపోలేదు. రైతుల అంతా అరణ్యరోధనగానే మిగిలిపోతుంది తప్ప సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడం లేదంటూ రాజకీయ పక్షాలు సైతం ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రెవెన్యూ శాఖ కే మచ్చ తెచ్చే తరహాలో కొంతమంది అధికా రులు ధరణి పోర్టల్లోని లిటిగేషన్లను కలెక్ష న్లుగా మార్చుకుంటూ లక్షల రూపాయల ను అమాయక ప్రజల నుంచి పొందుతున్న అక్రమా ర్కులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి కొరడా ఝులిపించడంతో పాటు ఆర్ఎస్ఆర్లో పెరిగిన విస్తీర్ణాన్ని తక్షణమే సరిచేసేలా క్షేత్రస్థాయిలోని అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసి భూవివాదాలకు ఎలా చెక్ పెడతారో వేచి చూడాల్సిందే.



## ఖైదీలకు అన్ని వసతులు కల్పించాలి

**రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ షమీం అక్తర్**

**నల్గొండ ప్రతినిధి, ఏప్రిల్25, ప్రభాతవార్త:** క్షణికావేశంలో నేరం చేసి శిక్షలు అనుభవిస్తున్న ఖైదీలకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ షమీం అక్తర్ తెలిపారు. శుక్రవారం నల్గొండ జిల్లాకేంద్రం లోని జిల్లా జైలును ఆయన సందర్శించారు. జైలులోని బ్యారక్ ల ను , వంటగదిని, ఖైదీలకు పెట్టే ఆహార పదార్థాలను పరిశీలించారు. ఖైదీలతో ముచ్చటించారు . వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు . అధికారుల ప్రవర్తన, ఖైదీలకు కల్పిస్తున్న వసతి సౌకర్యాల గురించి ఆరా తీశారు. జిల్లా జైలర్ బాలకృష్ణ ,జైలు సూపరింటెండెంట్ ప్రమోద్ లు జైలులో ఖైదీల వివరాలు వారికి అందిస్తున్న సౌకర్యాలు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కు వివరించారు . ఖైదీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు . అనంతరం జైలు ఆవరణలో విలేకరుల తో మాట్లాడుతూ జిల్లా జైలులో 177 మంది ఖైదీలు ఉన్నారని, అందులో 21 మంది మహిళా ఖైదీలు ఉన్నట్లు తెలిపారు. ఖైదీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవటానికి వచ్చినట్లు చెప్పారు . ఖైదీల కు సౌకర్యాలు అన్నీ సక్రమంగానే ఉన్నట్లు తెలిపారు . ఖైదీలు ఏవరూ ఫిర్యాదులు చేయలేదని పేర్కొన్నారు. ఖైదీలలో కొందరు నైపుణ్యం కలిగిన వారు కూడా ఉన్నారని తెలిపారు. నియమ నిబంధనల ప్రకారం జిల్లా జైలును నిర్వహిస్తున్నారని చెప్పారు . అంతకుముందు ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కు నల్గొండ ఆర్డీవో వై అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, డిఎస్పి శివరామిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, తదితరులు పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన జిల్లాలో ధాన్యం కొనుగోలు, ప్రభుత్వ ఆసుపత్రులద్వారా అందిస్తున్న సేవలు, సంక్షేమ హాస్టల్ల ద్వారా అందిస్తున్న సేవలు, ఇతర కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.

## శాంతి చర్చలకు ముందుకు రావాలి

**-బీజాపూర్ -తెలంగాణ సరిహద్దుల్లో కొనసాగుతున్న ముట్టడి నిర్మూలన సైనిక చర్య తక్షణమే నిలిపివేయాలి**

**-మావోయిస్టు నార్త్ - వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో రూపేష్**

**చర్ల, ప్రభాతవార్త :** శాంతి చర్చలకు ముందుకు రావాలని, బీజాపూర్ –తెలంగాణ సరిహద్దుల్లో కొనసాగుతున్న ముట్టడి నిర్మూలన సైనిక చర్య తక్షణమే నిలిపివేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) నార్త్ –వెస్ట్ సబ్జోనల్ బ్యూరో రూపేష్ శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతి చర్చల ద్వారా సమస్య పరిష్కారం కావాలని అందరూ కోరుకుంటున్నారని, శాంతి చర్చలకు మా పార్టీ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని, శాంతి చర్చలకు సంబంధించి మా పార్టీ కేంద్ర కమిటీ లేఖలు కూడా జారీ చేసిందని, విశ్వాస రాహిత్యాన్ని తొలగించేందుకు మా వైపు నుంచి నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.

అయితే ప్రభుత్వ ఉద్దేశం వేరేలా కనిపిస్తోందని, శాంతి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించే అవకాశం ఉన్నప్పటికీ అణచివేత, హింసాకాండ ద్వారా సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. దీని ఫలితంగా, బీజాపూర్తెలంగాణ సరిహద్దులో భారీ సైనిక ఆపరేషన్ ప్రారంభమైందని తెలిపారు.

ఈ ప్రచారాన్ని వెంటనే ఆపాలని, బలగాలను ఉపసంహరించుకోవాలని,చర్చల ద్వారా సమస్యను పరిష్కరించే మార్గాన్ని అనుసరించి అనుకూల వాతావరణాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నామని కోరారు.

ఈ మార్గం సానుకూల ఫలితాలను ఇస్తుందని, తుపాకీతో సమస్యను పరిష్కరించడానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న కాగర్ సైనిక్ ప్రచారాన్ని ఒక నెల పాటు వాయిదా వేయాలనే మా విజ్ఞప్తికి ప్రభుత్వం సానుకూల స్పందన కోసం ఆశతో ఎదురుచూస్తామని తెలియజేశారు.

## కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడినీ ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 25*



జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిని ఖండించిన మజీద్ కమిటీ సభ్యులు మరియు ముస్లిం మైనారిటీ సభ్యులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిలో పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నా మని ఈ చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ అల్లాను ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు, పవిత్ర శుక్రవారం నమాజ్ తదనంతరం హిల్ కాలనీ మజీద్ నందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు మరియు ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ షబ్బీర్, ఉపాధ్యక్షులు ఎస్కె గౌస్, ముస్లిం మైనార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ నల్ల బ్యాడ్జీలతో నిరసన

*నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 25*



పహాల్గా లో తీవ్రవాద దాడికి నిరసనగా శుక్రవారం నిడమనూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి పున్నం చిన్న వీరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ తీవ్రవాదాన్ని అంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ రాజు, డీ కోటేశ్వర్ రెడ్డి, అబ్దుల్ హలీం, పెద్ద బోయిన శ్రీనివాస్, మాయ కోటి, వినో ద్, వలసాని నాగరాజు, సతీష్, కామేశ్వర్ రెడ్డి, వెంకన్న నాయక్, మట్టయ్య, రవికుమార్ తదితరు న్యాయవాదులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన నకిరేకల్ నియోజకవర్గ నాయకులు

*ప్రభాతవార్త నకిరేకల్ ఏప్రిల్ 25*



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావునీ హైదరబాద్ లో నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి, నలగాటి ప్రసన్నరాజ్ ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజక వర్గానికి చెందిన పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే కేసీఆర్ బహిరంగ సభ ను విజయవంతం చెయ్యాలని కేటీఆర్ వారికి సూచించారు, జన సమీకరణ, సభకు వచ్చే కార్యకర్తలు తీసుకోవాలని జాగ్రత్తలపై వారికి పలు సూచనలు చేశారు, నకిరేకల్ నియోజకవర్గం నుండి పెద్దఎత్తున జనసమీకరణ చేసి సభను విజయవంతం చెయ్యాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మాజీ ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, కట్టంగూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ నూక సైదులు, కట్టంగూర్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వూట్కూరి ఏడుకొండలు, నకిరేకల్ పట్టణ అధ్యకులు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, నార్కట్ పల్లి మాజీ ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, కాసనగోడు మాజీ సర్పంచ్ చల్ల క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మే డే కార్యక్రమంను జయప్రదం చేయాలి

*పెద్దవూర ఏప్రిల్ 25 ప్రభాతవార్త*

మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాన్ని స్థానిక పెద్దవూర మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె బషీర్, పిఎన్ఎమ్ జిల్లా నాయకులు దుబ్బ రామ చంద్రయ్య మాట్లాడుతూ మే 1 తేదీన జరిగే మేడే కార్యక్రమంను కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల కోసం ఎంతో మంది నాయకులు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్నదే మే డే కావున కార్మికులందరూ తప్పకుండా పాల్గొనాలని అన్నారు అదేవిధంగా మే 20వ తేదీన దేశ వ్యాప్త సమ్మెను కూడా జయప్రదం చేయాలని అన్నారు ఈ దేశవ్యాప్త సమ్మెలో సంఘటిత కార్మికులు అసంఘటిత కార్మికులు అందరూ పాల్గొనాలని కోరినారు ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు దొంతాల నాగర్జున, దోరేపల్లి మల్లయ్య, ఊరే ప్రభాకర్, ఈగల సంజీవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ తీగలకు తగిలి గడ్డి ట్రాక్టర్ దగ్ధం

*సంస్థాన్నారాయణపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త*

సంస్థాన్నారాయణపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఉన్న బొడ్రాయి వైపు వెళ్లే రోడ్డులో శుక్రవారం రాత్రి పెను ప్రమాదం చోటు చేసుకుంది. బొడ్రాయి రోడ్డులో ఎండుగడ్డితో వెళ్లున్న ట్రాక్టర్‌కు విద్యుత్ స్తంభానికి తగిలింది. దీంతో లూజుగా ఉన్న విద్యుత్ వైర్లు ఒక్కదానికి ఒక్కటి అల్లుకుని విద్యుదాఘాతాం చోటు చేసుకుంది. దీంతో మంటలు ఎండుగడ్డికి తగడంతో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానికులు నీటి సహాయంతో మంటలను ఆర్పివేశారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

*డిండి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనుక భాగంలో ప్రహరి గోడ పక్కనే గుర్తుతెలియని శవం లభ్యం వయస్సు 45,50 సంవత్సరాలు కలిగిన మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడని డిండి పోలీసులు తెలిపారు. మృతుని పైన గోధుమ రంగు షర్టు, బ్లూ కలర్ ప్యాంటు ధరించి తలకు పింకు మరియు బ్లూ మిక్స్ రంగు కలిగిన టవల్ తలపై ధరించి ఉన్నాడన్నారు. ఇట్టి మృత దేహమును గుర్తుపట్టిన వ్యక్తులు ఈ క్రింది నెంబర్లకు 8712675544 , 8712670223, 8712670155 సమాచారం తెలుపాలని, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సురేష్ తెలిపారు.

## రాజపేటలో కొవ్వొత్తులతో బీజేపీ ప్రదర్శన

*రాజాపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త*



రాజాపేట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కశ్మీర్ పహల్గాంలో టూరిస్టులమీద జరిగిన టెర్రసిస్టు దాడిలో మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. తుపాకులు బాంబులతో హిందూ ధర్మం మీద దాడి చేస్తే ప్రతిదాడి భయంకరంగా ఉంటుందని రాజపేట బీజేపీ తరపున హెచ్చరించారు.

## నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు పండ్ల మొక్కల కోసం దరఖాస్తు చేసుకోవాలి

*ప్రభాతవార్త నకిరేకల్ ఏప్రిల్ 25*



గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్ల మొక్కలు కావాల్సి న రైతులు దరఖాస్తు చేసు కోవాలని నకిరేకల్ ఉద్యానవన అధికారి ప్రవీణ్ ప్రకటనలో తెలిపారు, నిమ్మ, బత్తాయి మామిడి, దానిమ్మ, సీతాఫలం, పామాయిల్, మొక్కల కోసం గ్రామ కార్యదర్శిని లేదా ఫీల్డ్ అసిస్టెంట్ ను సంప్రదించాలని సూచించారు, నకిరేకల్ నియోజకవర్గంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## జూదారుల అరెస్టు.

*త్రిపురారం.ప్రభాతవార్త:*



త్రిపురారం మండల శివారు ప్రాంతంలోని ఓ రైస్ మిల్ వెనుక శుక్రవారంపేకాట ఆడుతున్న పలువురు జూదారులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ. వై ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం స్థానిక వెంకట సాయి రైస్ మిల్ వెనుకాల పొలంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారంతో హెడ్ కానిస్టేబుల్ వి. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలోని పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేసి తుంగ పాడు గ్రామానికి చెందిన వంచ రవీందర్ రెడ్డి, మచ్చ శ్యామ్, సజ్జల శ్రీనివాస్ రెడ్డి అనే ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. నేరం అంగీకరించిన వ్యక్తుల నుండి రూ 7200/ నగదు తో పాటు, 4 మొబైల్ ఫోన్ లు, ఆరు మోటార్ సైకిళ్ళు తదితర వస్తువుల్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరు కాక కోట దుర్గయ్య, వెంకన్న, మేకపోతుల శ్రీను, కొమ్మరాజుల నాగరాజు, కంచు గట్ల లింగ ప్రసాద్ లు పారిపోయినట్లు తెలిపారు.

## ఆర్టీసి బస్సుఢీ కొని వ్యక్తి మృతి

*కొండమల్లేపల్లి,25ఏప్రిల్,ప్రభాతవార్త:*



ఆర్టీసి బస్సుఢీకొని బైక్‌పై వెళుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామశివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అనుమలు మండలానికి చెందిన వంగాల లావయ్య చారి దేవరకొండలోని తన బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి స్వగ్రామం వెళు తుండగా మార్గమద్యలో చిన్న అడిశర్లపల్లి గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న ఎపిఎస్ ఆర్టీసి బస్సు ఢీ కొనడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని భార్య వంగాల మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

## అక్రమ ఇసుక పట్టివేత

*మిర్యాలగూడ. ఏప్రిల్ 25 ప్రభాతవార్త*



అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను శుక్రవారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం... తడకమళ్ళ గ్రామ శివారులో అక్రమముగా ఇసుకను తరలిస్తున్నరన్న సమాచారం మేరకు మూసి వద్దకు వెళ్లగా నాలుగు ట్రాక్టర్ల లో ద్వారా ఇసుక నింపీ ఉందన్నారు. పోలీస్ వారి రాకని గమనించిన మూడు ట్రాక్టర్ల యజమానులు ట్రాలీ లనీ అక్కడే వదిలి ట్రాక్టర్ ఇంజన్లతో పారిపోయినట్లు పేర్కొన్నారు. ట్రాలీల నెంబర్ల ఆధారంగా నేరేడుచర్ల మండ్నల దాసారం గ్రామానికి చెందిన జనార్ధన్, ఎస్కె సైదులు, నరేందర్ లు అని తెలిసిందన్నారు. మూడు ట్రాలీలను పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూభారతి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*మునగాల ఏప్రిల్ 25 ప్రభాతవార్త*



రైతులు భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూ భారతని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం ఇక్కడ జడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిభూ భారతి చట్టం 2025 అవగాహన సదస్సు ను అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ ి ప్రారం భించారు. ధరణిలో చాలా సమస్యలు పరిష్కారం కాలేదని రైతులు ఆందోళనలో ఉన్నారని అన్నారు. .గతంలో గ్రామ స్థాయి లో వి ఆర్ ఓ, వి ఆర్ ఎ లు ఉండి భూ సమస్యలను పరిష్కరించేవారు అని ధరణి అమలు తో వి ఆర్ ఓ వ్యవస్థ రద్దు కావటంతో ఆ రోజు నుండి నాలుగున్నర సంవత్సరాలుగా రైతులు భూ సమస్యలకి ఎవరికీ చెప్పాలో తెలియక తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయాల చుట్టూ తిరిగితే తమ దగ్గర అధికారాలు లేవని కలెక్టర్ దగ్గరికి వెళ్లాలని చెప్పాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పాత పాస్ పుస్తకం లో భూమి ఉన్నవారికి, విస్తీర్ణం మొత్తం నమోదు కానీ వారు భూ భారతి ద్వారా సమస్యలు పరిస్కారం అయి వారి పేర్లు రికార్డులలో నమోదు చేసి పాస్ పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు. సాదా కాగితం ద్వారా కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధికరణ చేయుటకి బైనామా ద్వారా 2020 లో దరఖాస్తు చేసినవారి ఆర్డీఓ పరిశీలించి క్రమబద్ధికరించి పాస్ పుస్తకాలు జారీ చేస్తారని తెలిపారు. ధరణిలో ఒకరి భూమిపై కోర్ట్ కేసు ఉంటే ఆ సర్వే నెంబర్ అంత నిషేధిత జాబితాలో బ్లాక్ చేయటం జరిగిందని భూ భారతిలో వివా దం ఉన్న భూమి మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచటం జరుగుతుందని తెలిపారు. వారసత్వం భూములు అమలు చేసేటప్పుడు కొంత మంది వారసులు మాత్రమే వచ్చి భూమిని పట్టా చేపిం చుకునే వాళ్లు అని తర్వాత మిగిలిన వారసులు వచ్చి తమకు తెలీయకుండా కొంతమంది మాత్రమే పట్టా చేపించుకున్నారని పిర్యాదు చేస్తే కోర్ట్ ద్వారా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ లు చెప్పేవారు అని కానీ భూ భారతి ద్వారా తహసీల్దార్ వద్ద ఏమైనా తప్పు జరిగితే ఆర్డీఓ కి, ఆర్డీఓ వద్ద తప్పు జరిగితే కలెక్టర్ కి అప్పీల్ చేసేలా రెండు అంచేలా అప్పీల్ వ్యవస్థను భూ భారతిలో పొందుపర్చారని అన్నారు. రైతులకి పాస్ బుక్స్ ఉంటేనే సంతోషం అని భూ భారతి అమలు తర్వాత రెవిన్యూ బృందాలు గ్రామాల వారీగా భూ సమస్యలు పరిశీలించి రైతులకి మే లు జరిగేలా పాస్ పుస్తకాలు జారీ చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సూర్యనారాయణ, తాసిల్దార్ ఆంజ నేయులు ,మండల స్పెషల్ అధికారి శిరీష, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, కోదాడ ఏడిఏ ఎల్లయ్య వ్యవసాయ అధికారి బి. రాజు మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కోటేశ్వరరావు, పిఎసి ఎస్ చైర్మన్లు సత్యనారాయణ, చంద్రయ్య , రామిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నాయకులు నల్లపాటి. శ్రీనివాస్ డాక్టర్ రవీందర్, డాక్టర్ పుష్పలత, రాము నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శుభవార్త దేవాలయ తిరునాళ్లు






*మఠంపల్లి ఏప్రిల్ 25 ప్రభాతవార్త.*

రాష్ట్రంలో రెండవ అతిపెద్ద చర్చిగా పేరుగాంచిన శుభవార్త దేవాలయ తిరునాళ్లు మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈచర్చికి ఎంతో ప్రత్యేకత ఉంది ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25 వ తేదీన గ్రామ పెద్ద పండుగగా కులమతాల కతీతంగా అన్ని మతాలవారు ఈ పండుగను ఎంతో కన్నుల పండుగగా జరుపుకుంటారు. మూడు రోజులపాటు జరిగే ఈ తిరునాళ్లకుతెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో క్రైస్తవ భక్తులు చర్చికి చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఉదయం 10 గంటలకు చర్చిలో దివ్యబలి పూజా కార్యక్రమంతో తిరునాళ్లు ప్రారంభమయ్యాయి. విజయవాడ మెత్రాసనం బిషప్ తెలగ తోటి రాజారావు క్రైస్తవ భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. వివిధ చర్చిల ఫాదర్లు మఠ కన్యలు ప్రార్థనలు నిర్వహిం చారు 26వ తేదీ శనివారం నుండి రాష్ట్రాల స్థాయి ఎద్దుల బండలాగు ప్రదర్శన పోటీలు జరగనున్నాయి. మూడు రోజులపాటు జరగనున్న ఎద్దుల పందాలకు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో ఎద్దులు తరలివచ్చాయని పోటీలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు సాయంత్రం చర్చి ఆవరణలో తేరు ఊరేగింపు కన్నుల పండుగ జరిగింది ఈ కార్యక్రమాల్లో చర్చి ఫాదర్ మార్టిన్ పసల హుజూర్నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆదూరి స్రవంతి కిషోర్ రెడ్డి గాలి చిన్నపరెడ్డిగారి జయభారత్‌రెడ్డి క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పలువురికి సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ లక్ష 45 వేల చెక్కు లను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లి కార్జునరావు, ఇతర నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు పట్టణానికి చెందిన పొనుగుపాటి వెంకటేశ్వరరావు కి 60 వేలు, బత్తిని వెంకట రామ నరసమ్మ కి 60 వేలు, బొర్రా శివ కు 25 వేల చెక్కులను ఈ సంద ర్భంగా అందజేశారు. కార్యక్ర మంలో నాయకులు ఎండి అజీజ్ పాషా, సమ్మెట సుబ్బరా జు, కుక్కడుపు మహేష్ గౌడ్, పాశం రామరాజు, చిన్నం శ్రీనివా స రావు ఎడవల్లి వీరబాబులు పాల్గొన్నారు

## హుజూర్నగర్ బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు



*హుజూర్‌నగర్ టౌన్. ఏప్రిల్ 25, ప్రభాతవార్త:*

హుజూర్‌నగర్ బార్‌అసోసియేషన్‌కు శుక్రవారం నిర్వహించిన ఎన్నికల్లో సాముల రామిరెడ్డి ప్యానెల్‌నుంచి అనేకమంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను ఎన్నికల అధికారుల అధికారులు వ్యహరించిన రాఘవారావు , అంజయ్యలు ప్రకటించారు, అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎన్నికైన అసోసియేషన్ అధ్యక్ష, కార్యవర్గసభ్యులను పలువురు , న్యాయవాదులు, ఇతరులు అభినందించారు.

కార్యవర్గ సభ్యులుగా అధ్యక్షుడిగా ఎన్నికైన రాంరెడ్డి ప్యానెల్ నుంచి పోటీ చేసిన ధూళిపాల శ్రీనివాసరావుకు 68, గొట్టె ప్రశాంత్‌కు 64, కొణతం నాగార్జున 67, షేక్ సైదాహుస్సేన్ 72, చిట్టిప్రోలు రమేష్‌కు 70, బాణోతు శంకర్‌నాయక్ 9, షేక్ మౌలాబి 21, రామినేని వెంకటేష్ 10ఓట్ల మెజార్టీతో ప్రత్యర్దులపై విజయం సా ధించినట్లు ఎన్నికల అధికారులు ఎం.ఎస్. రాఘవరావు, అంజయ్యలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు రాంరెడ్డికి, ఇతర పదవులకు ఎంపికైన వారిని న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

## డయాలసిస్ పేషెంట్ చేనేత కార్మికుడు రామచంద్రంకు ఆర్థిక సహాయం



*గట్టుప్పల్,25ఏప్రిల్,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండలంలో నివాసం ఉంటున్న చేనేత కార్మికుడు బొల్లం రామచంద్రం గత కొన్ని నెలలుగా కిడ్నీ వ్యాధితో బాధ పడుతూ డయాలసిస్ చేయించుకుంటున్నారు. విషయం తెలుసుకున్న పుట్టపాక గ్రామ నివాసులు గజం నరేందర్ బాధితుడికి రూ20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిదంగా పద్మశాలి కాలనీలోని తోటి కార్మికులంతా కలిసి సమకూర్చిన రూ.13,500లను చేనేత కార్మికుడు బొల్లం రామచంద్రంకు శుక్రవారం అందజేశారు. చేనేత కార్మికుల ఐక్యతను చూసి పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, అంజయ్య, మల్లేశం, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.




## రజతోత్సవ సభను విజయవంతం చేయండి

*నడిగూడెం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:*

ఈనెల 27న వరంగల్ లో జరిగే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మండల టిఆర్ఎస్ నాయకులు పల్లా నర్సిరెడ్డి, భువనగిరి ఉపేందర్, అనంతుల ఆంజనేయులు తదితరులు కోరారు. ఇప్పటికే జిల్లా నుంచి భారీగా జన సమీకరణ చేసినట్లు స్వచ్ఛం దంగా ప్రజలు ముందుకు వచ్చి ఎద్దుల బండ్లపై పాదయాత్రతో వరంగల్ చేరుకుంటున్నారన్నారు. సభ ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నందున ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారన్నారు. ఇచ్చిన హామీలు అమలు జరపటంలో ప్రభుత్వము విఫలమైందన్నారు. భారత రాష్ట్ర సమితి పాలనను ప్రజలు కోరుకుంటున్నారు అన్నారు. సభ విజయవంతానికి మండలం నుండి ప్రజలను తరలించేందుకు విస్తృత ప్రచారం చేసామన్నారు.

## పని దినాల కుదింపు సరైంది కాదు

*నడిగూడెం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:*

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక పని దినాల కుదింపు సరైంది కాదని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. కేంద్ర ప్రభుత్వం పని దినాలను 8 కోట్ల నుంచి 6.5 కోట్ల కు పని దినాలను తగ్గించడం సరైనది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. రోజుకు ఉపాధి కూలీలకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని సంవత్సరంలో 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. పని దినాల కుదింపు చట్ట వ్యతిరేకం అన్నారు. ఇప్పటికే పనుల వద్ద సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ ము ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. పని దినాల కుదింపుపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్





*మునగాల ఏప్రిల్ 25 ప్రభాతవార్త*

మండల పరిధిలోని తాడ్వాయి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పరిశీలించారు. గ్రామంలోని దాట్ల రాములమ్మ భర్త వీరస్వామి, బానోతు ఉమ భర్త సురేష్ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి పునాది పూర్తి అవ్వగానే లక్ష రూపాయలు పడినాయా అని అడిగగా లక్ష రూపాయలు వచ్చాయని సంతోషంగా లబ్ధిదారులు కలెక్టర్ కి చెప్పారు. అక్కడే ఆడుకుంటున్నా మాలోతు మోక్షి త్, చరణ్య, మహేష్, తదితరులకి నోట్ బుక్స్, పెన్నులు ఇచ్చి బాగా చదివి ఉన్నత స్థాయి కి చేరుకోవాలని ఆకాక్షి ంచారు. తదుపరి మండల కేంద్రంలోని పి హెచ్ సి ని ఆయన పరిశీలించారు. ఫార్మసీ స్టోర్, సిబ్బంది వివరాలు, గర్భిణీ స్త్రీల నమోదు రిజిస్టర్ పరిశీలించి త్రాగు నీరు వసతి అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ ఆంజనేయులు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలిశెట్టి బుచ్చి పాపయ్య వీరబాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరావు, డాక్టర్ రవీందర్, డాక్టర్ పుష్పలత, కార్యదర్శి రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దోమలు పుట్టకుండా కుట్టకుండా చూడాలి

*మునగాల ఏప్రిల్ 25 ప్రభాతవార్త*

దోమలుపుట్టకుండా కుట్టకుండా చూడాలని రేపాల డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల సిబ్బంది ర్యాలీ నిర్వహించారు 2030 వరకు మలేరియా నిర్మూలన దిశగా సిబ్బంది పనిచేయాలని పిలుపు నిచ్చారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే దినోత్సవాన్ని పాటించాలని సిబ్బందికి తెలిపారు ఏదైనా జ్వరం వచ్చినచో వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఆరోగ్య విస్తరణ అధికారి బి భాస్కర్ రాజు సూపర్వైజర్ బి జయమ్మ నర్సింగ్ ఆఫీసర్ సునీత హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ ల్యాబ్ టెక్నీషియన్ ఫణీంద్ర ఏఎన్ఎంలు కే పద్మ బి పద్మ ఆశాలు జ్యోతి రమణ భాగ్య తదితరులు

# ప్రజా సమస్యలపై 28న కలెక్టరేట్ ముందు ధర్నా

*బీబీనగర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:*

అర్థాంతరంగా ఆగిపోయిన రుద్రవెల్లి మూసి బ్రిడ్జిని, జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలకు గురవుతున్నప్పటికీ బీబీనగర్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేసే విషయంలో, గూడూరులో అండర్ పాస్ ఏర్పాటు చేసే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం కందాడి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశం అనంతరం 28 న కలెక్టరేట్ ముందు జరుగు ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 16 మాసాలు గడిచిపోయినప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చకాడా పూర్తిగా విఫలమైందని అన్నారు. జాతీయ రహదారిపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తక్షణమే బీబీనగర్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిని, గూడూరులో అండర్ పాస్ కు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని అన్నారు. బీబీనగర్ మండలంలోని రాయరావుపేట సర్వేనెంబర్ 178 లో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. ఆరు నెలల్లో పూర్తి చేయాల్సిన రాఘవపురం నుండి ఎర్రబెల్లి తండా వరకు బీటీ రోడ్డు రెండు సంవత్సరాలు పూర్తయినా రోడ్డు పూర్తి చేయలేదని అన్నారు. సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని వెంటనే బీటీ రోడ్డును నిర్మించాలని అన్నారు. మాదారం నుండి సిరివేణికుంట వరకు బీటీ



రోడ్డు పనులు చేస్తామని శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నేటికీ పనులు ప్రారంభించలేదన్నారు. బీబీనగర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మధ్యలో ఉన్న డంపింగ్ యార్డ్ ను జనావాసాలకు దూరంగా ఇతర ప్రాంతానికి తరలించాలని అన్నారు. ఇందిరమ్మ కాలనీ, రంగాపురం, లెప్రసీ కాలనీ, బీబీనగర్ లో ఇంటి పన్ను వసూలు చేసి ఆన్ లైన్లో నమోదు చేయకుండా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ ఉమర్, నాయకులు బండారి శ్రావణ్ కుమార్, మేకల బాబు, మాదారం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### గంజి మురళీధర్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

*మోత్కూర్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త*

జిల్లాలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ డిమాండ్ చేసారు. శుక్రవారం చేనేత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, చేనేత మరియు జోలి శాఖ డెవలప్మెంట్ అధికారి డివో రాజేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు అనంతరం గంజి మురళీధర్ మాట్లాడుతూ.....ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిఫ్ట్ పథకంలో చేనేత కార్మికునితోపాటు అనుబంధ కార్మికులకు అనుమతించాలని, నూలు సబ్సిడీ క్రింద కార్మికునికి అనుబంధ కార్మికులకు నగదు బదిలీ ద్వారా ప్రతీ నెల 3000/ రూపాయలు వారి బ్యాంక్ ఖాతల్లో జమ చెయ్యాలని, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని రెండు లక్షల వరకు చెయ్యాలని కోరారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, చేనేత పరిశ్రమ, కార్మికుల ఉపాధికి సంక్షేమ



బోర్డు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేసారు. చేనేత రక్షణకు బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా ఉపాధ్యక్షులు కోడి బాలనర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు బోడ ఆంజనేయులు, జెల్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# హాజీపూర్ తేట్టే బావి సంఘటన జరిగి ఐదు ఏళ్ళు పూర్తి

### హాజీపూర్ తేట్టే బావి సంఘటన జరిగి ఐదు ఏళ్ళు పూర్తి

### ఉరిశిక్ష పడేవరకు పోరాటం ఆగదు

### ఫకీర్ రాజేందర్ రెడ్డి ఆత్మ బలిదానాలతో గ్రామం

### అభివృద్ధి బాటలో... వారి ఆత్మకు శాంతి చేకూరాలి


*బొమ్మలరామారం ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*

మానవ మృగం మర్రి శ్రీనివాస్ రెడ్డి చేతిలో అతి దారుణంగా చంపబడ్డ శ్రావణి మనీషా కల్పన ల ఆత్మలకు శాంతి చేకూరాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని హాజీపూర్ గ్రామ చౌరస్తాలో కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపిటిసి పక్కీర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంతాప సభకు ఆయన హాజరై మాట్లాడుతూ వారి ఆత్మబలియానాలతో గ్రామంలోని బ్రిడ్జి ఏర్పడిందని సీసీ కెమెరాలు బీటీ రోడ్లు తో పాటు బస్సు సౌకర్యం తో గ్రామం అభివృద్ధి చెందిందని ఇవి ముందే జరిగి ఉంటే పసిప్రాణాలు పోయేవి కావని ఆయన అన్నారు. వారి చిత్రమటానికి పూలమాలదేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం కిషన్ జిల్లా అధ్యక్షులు. మాజీ ఎంపీటీసీ



రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అభం శుభం తెలియని ఆడపిల్లలను లిఫ్ట్ పేరుతో ఎక్కించుకొని వాని బలి తీసుకున్న మర్రి శ్రీనివాస్ రెడ్డిని ఉరి తీసే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. వారి ఆత్మ బలిదానాలతో గ్రామం అభివృద్ధి చెందిందని ఆరోజు పోరాటమే ఈ అభివృద్ధిని ఆయన అన్నారు పేద ప్రజలకు న్యాయం చేసే వరకు పోరాడుతామని అన్నారు. శ్రావణి తండ్రి ఇటీవల అనారోగ్యం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో: బాలరాజ్ గౌడ్. మాజీ జనరల్ సెక్రటరీ భీమ్ రాజ్ కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు నరసింహారెడ్డి. యు మోర్చా నాయకులు గుర్రం ప్రవీణ్ రెడ్డి బిజెపి నాయకులు కురుమిళ్ళ ఈశ్వర్ గౌడ్. టిల్లు యాదవ్. మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.....

## భువనగిరి వార్త



# పనకబండలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

*మోత్కూర్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త*



మోత్కూర్ మండలం పనకబండ గ్రామంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, మండల కోఆర్డినేటర్ సుంశాల అనిల్ ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామిల్ ఆదేశానుసారం నిర్వహించిన ఈ ర్యాలీలో మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ పాల్గొని ప్రసంగించారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడు పైన ఉందని దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ మహాత్మా గాంధీ మహాగాంధీ అనుసరించి శాంతి, అయుంసా సిద్ధం పాటిస్తూ రాజ్యాంగం లోని ఆర్టికల్స్ వివరిస్తూ ప్రజలను ఉత్తేజపరుస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పనకబండ గ్రామ శాఖ అధ్యక్షలు బత్తిని ధర్మయ్య సినియర్ నాయకులు సుదగాని పాండు..బత్తిని పెద్ద గోపాల్, బత్తిని శేఖర్ ముక్కాముల సోమేశ్, లోతుకుంట గిరి, ఓర్సు శ్రీను రాపోలు ఆంజయ్య వడ్డేపల్లి జగన్, వడ్డేపల్లి మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు

# నేడు భూభారతిపై అవగాహన సదస్సు

*బీబీనగర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:*

భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలకు సత్వర పరి ష్కారం లభిస్తుందని బీబీనగర్ తహసీల్దార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నేటి ఉదయం 9:30 గంటలకు బీబీనగర్ తహ సీల్దార్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు హాజరవు తారని, మండలంలోని రైతులు పెద్ద ఎత్తున అవగాహన సదస్సుకు హాజరుకావాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలి

*రామన్నపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలోనే మీ పిల్లలను చదివించాలని మండల విద్యాధికారి గవ్వ జ్యోతి సూచించారు. శుక్రవారం మండలంలోని వెల్లంకి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వేసవి సెలవుల్లో విద్యార్థులను చేర్చుకోవడం కోసం తలపెట్టిన స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో వారు పాల్గొని మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి మాట్లాడుతూ సెలవుల్లోనే ప్రతి విద్యార్థి ఇంటికి వెళ్ళినప్పుడు తల్లిదండ్రుల నుండి మంచి స్పందన వస్తుందని తెలిపారు. అనంతరం వేసవి సెలవుల్లో కూడా ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించడం పట్ల మండల విద్యాధికారి, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పులగం సులోచన, మాజీ వైస్ చైర్మన్ కర్రె రాజు, ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి, ఉయ్యాల బిక్షమయ్య, దూదిగామ సువర్ణ, బంధువుల వెంకటయ్య, కొసనం మాధవి పాల్గొన్నారు

# నా భూమి ని నాకు ఇప్పించి నాకు న్యాయం చేయండి మహాప్రభో.

*నాగారం ఏప్రిల్ 25 ప్రభాతవార్త*

నా భూమిని నాకు ఇప్పించి నాకు న్యాయం చేయండి మహా ప్రభో అని మండల పరిధిలోని వర్ధమానుకోట కు చెందిన బుర్ర మణెమ్మ విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టరు కు మొర పెట్టుకున్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని ఇన్స్పెక్షన్ బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేను కష్టపడి సర్వేనెంబర్ 559/అ/2 లో 39 గంటల భూమిని కొనుగులు చేసినను అని అన్నారు. అట్టి భూమిని నా కొడుకు అయినా బుర్ర నరేష్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించినానని తెలిపారు. 2021లో నా కొడుకు అనారోగ్యంతో మరణించగానే నాకు తెలియకుండా రెవెన్యూ అధికారులకు లంచం ఇచ్చి దొంగచాటుగా ఆ భూమిని నా కోడలు పేరు మీదికి పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న మా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్పించారని వాపోయారు. విషయం తెలుసుకొని నాకు అన్యాయం చేయవద్దని ఆ పెద్దమనిషి కాళ్ల మీద పడగా నన్ను కాళ్లతో తన్ని నెట్టివేసినాడని ఆవేదన వ్యక్తం చేశారు. నా భూమిని నాకు తెలియకుండా మార్పించడానికి మీరు ఎవరు అని గట్టిగా నిలధీసి అడగడంతో నా కోడలు పేరుమీద నుండి మరో బిఆర్ఎస్ పార్టీ నాయకుడి పేరు మీద కి మార్పించినారని ఆరోపించారు. మా గ్రామానికి చెందిన పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నా భూమిని కాజేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి నా భూమిని నాకు ఇప్పించి న్యాయం చేయాలని కోరుతున్నానని అన్నారు. నాకు న్యాయం జరగక పోతే నాకు చావేదిక్కు అని ఆమె అన్నారు




# పూలే,అంబేద్కర్ జన జాతర సభను జయప్రదం చేయాలి



*గట్టుప్పల్,25ఏప్రిల్,ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అణచివేత ఆధిపత్యంపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, ఈ నెల 28న నల్లగొండలోని గడియారం సెంటర్‌లో జరిగే పూలే,అంబేద్కర్ జన జాతరసభను జయప్రదం చేయాలని,కుల వివక్షపై ప్రత్యేక ప్రతిఘటన ఉధ్యమాలు చేపట్టాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్ట శివకుమార్ పిలుపునిచ్చారు.గట్టుప్పల్ మండలంలోని తెరట్‌పల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో కెవిపిఎస్,సామాజిక ప్రజా సంఘాలు పాల్గొని పూలే,అంబేద్కర్ జన జాతరసభను పోస్టర్‌ను ఆవిష్కరించారు. కుల వివక్ష ఆధిపత్యానికి వ్యతిరేకంగా కెవిపిఎస్ గత కొన్నేళ్లుగా ఈ సభలునిర్వహిస్తుందన్నారు. మను ధర్మ శాస్త్రం పేరుతో మెజీర్టీ ప్రజలను అణచివేశారన్నారు. మనువాద విధానాలతో దేశాన్ని పాలిస్తున్న రాజ్యాంగాన్నితొలగించాలని చూస్తున్నా రన్నారు.జ్యోతిబా పూలే ,అంబేద్కర్ ఆశయాలను నేటి తరంలోకి విస్తృతంగా తీసుకెళ్లే క్రమంలో పూలే,అంబేద్కర్ జన జాతరసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో కుల వివక్ష,అంటరానితనం ఎక్కడ ఉన్నా పోరాడుతామని అన్నారు.ప్రత్యక్షంగా ప్రతిఘటన చేపడతామని చెప్పారు.ఈ సభకు ప్రొ.చింతకింది కాశీం,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఏపూరి సోమయ్య,కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కూలాబ్‌బాబు,తెలుగు అధ్యాపకులు అనితతోపాటు పలువురు సామాజిక ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు .కళాకారుల ఆటపాటలు,సంస్కృతి కార్యక్రమాలు వుంటాయని అన్నారు.పెద్ద ఎత్తున ప్రజలు,పుర ప్రముఖులు, కవులు,కళాకారులు మేధావులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తలారి సాయిలు, బొట్ట రవి, అచ్చినా శ్రీనివాసులు, వల్లూరి రాజు,బిజిలి శివ,వల్లూరి నరేష్,అచ్చిన రాములు,పబ్బు లింగస్వామి, కట్ట స్వామి,కట్ట యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపిపి



*కొండమల్లేపల్లి,25ఏప్రిల్,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామానికి చెందిన గుండాల వెంకటయ్య ముత్యాలమ్మ దంపతుల ఏకైక పుత్రుడు రాజేష్‌యాదవ్ వివాహం దోనియాల గ్రామ వాస్తవ్యులు ఉగ్గపల్లి బుచ్చయ్య లక్ష్మమ్మ దంపతుల కనిష్ట పుత్రిక శిల్పతో శుక్రవారం చిలకమర్రి మండల పరిధిలోని ప్రేమ్ గార్డెన్స్‌లో జరిగింది.ఈ వివాహ వేడుకకు మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు హాజరై వారి వైవాహిక జీవితం ఆనందంగా ఉండాలని నూతన వధువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి,మాజీ సర్పంచ్‌లుగంధం సురేష్,మూడావత్ మంగ్యానాయక్, కాంగ్రెస్ మండల నాయకులు రమావత్ రాజు,విప్పలపల్లి జితేందర్‌యాదవ్,కూర సిద్ధు, నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

*చండూరు,25ఏప్రిల్,ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కొండాపురం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు కోరారు. స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన భార్య బ్రతికి ఉన్నప్పుడు ఆమె అనారోగ్యంతో హాస్పిటల్‌లో ఉన్న సందర్భంలో సరెండర్ లీవ్స్ సంపాదిత సెలవులు 15 రోజులు నగదుగా పెట్టుకున్నట్లు ,ఆ డబ్బులు ఇంతవరకు అందలేదని,ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా టిజిఎల్ఐ లోన్ పెట్టినా అది కూడా సంవత్సరం దాటినా ఇంతవరకు రాలేదని ఆవేధన చెందారు.తన భార్య చనిపోయినా ఇంతవరకు డబ్బులు రాలేదని అన్నారు.తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం ద్వారా డబ్బులు వచ్చేలా చేయాలని ఆయన కోరారు.

## వీధిలైట్ల పంపిణి



*చండూరు రూరల్,25ఏప్రిల్,ప్రభాతవార్త:*

చండూరు మండలంలోగల బోడంగిపర్తి గ్రామంలో వీధిలైట్లను మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 2లోల 56వేల వ్యయంతో మంజూరు చేశారు.కాగా శుక్రవారం మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి సుజవుద్దీన్ ఆయా వార్డులవారికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంవలో గ్రామపంచాయతీ సిబ్బంది ,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతంలో కార్పోరేట్ విద్య అందిస్తున్న డాన్‌బోస్కో కళాశాల



*చండూరు,25ఏప్రిల్,ప్రభాతవార్త:*

గ్రామీణ ప్రాంతంలోగల చండూరు డాన్‌బోస్కో కళాశాల అతి తక్కువ ఫీజుతో పేద విద్యార్థులకు కార్పోరేట్ విద్యను అందిస్తూ ఉంది.ఇంటర్మీడియట్ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.అదేవిదంగా ద్వితీయ సంవత్సరంనందు 99శాతం ఉత్తీర్ణతతోపాటు మొదటి సంవత్సరంలో 91శాతం ఉత్తమ ఫలితాలు సాధించారు.ద్వితీయ సంవత్సరం ఎంపిసి గ్రూప్‌నందు బెనెడిట్ సబర్ 985/1000,పర్కి బిందు 984/1000 పాశం భవాని 974/1000,బైపిసిలో కల్లెట్ల వెంకటేష్,961/1000,సానియా 95/1000 బరిగెల అభిలాష్ 953/1000,కొండవీటి అఖిల్ 953/1000 మార్కులు సాధించగా,సిఈసిలో బొల్లం పూజ888/1000,సిద్ధగొని అంజలి 876/1000,అదేవిదంగా మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపిసినందు మహ్మద్ సానియా 462/470,మహ్మద్ సమీర 461/470,ఉల్లాస్ మాలిక్449/470,బైపిసినందు బొమ్మకంటవి గణేష్385/440,కొంక అరవింద్ 384/440,సిఈసి నందు బొమ్మకంటవి వైష్ణవి372/500,నాగబండి అంజన 360/500,ఇర్గి తేజశ్రీ 360/500 సాధించారు.ఈ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ పాదర్ రాజేష్,ప్రిన్సిపాల్ బాలశౌరి రెడ్డి అభినందించారు.వారు మాట్లాడుతూ దూర ప్రాంతాలకు వెళ్లకుండా విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసించి ఎక్కువ మార్కులు పొందినందుకు ఆనందంగా ఉందన్నారు.విద్యార్థులు ఇదేవిదంగా చదువుతూ తాము చదవుతున్న కళాశాలకు ,తల్లిదండ్రులకు,ఊరికి పేరు తేవాలని కోరారు.

## ఉగ్రదాడుల దోషులను శిక్షించాలి

*గట్టుప్పల్,25ఏప్రిల్,ప్రభాతవార్త:*



ఉగ్రదాడులపై సమగ్ర విచారణ చేపట్టి ,దోషులను శిక్షించాలని చైతన్య సాంస్కృతిక వేదిక జిల్లా ఉపాధ్యక్షులు కాటేపాక శంకర్ అన్నారు.గట్టుప్పల్ మాట్లాడుతూ పహల్గాం లో పర్యాటకులపై దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు.ఈ ఘటన సమంజసం కాదని,నీచమైన చర్య అన్నారు.ప్రతి ఒక్కరూ దీనిని ఖండించాని,ఉగ్రవాదాన్ని ప్రజలంతా ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

## మునుగోడు




## ఉగ్రవాద దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



*గట్టుప్పల్,25ఏప్రిల్,ప్రభాతవార్త:*

జమ్ము కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి నిరసనగా గట్టుప్పల మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో అమరులైన భారతీ హిందువుల ఆత్మశాంతి కోసం అంబేద్కర్ చౌరస్తానుండి వివేకానంద విగ్రహం వరకు బిజెపి శ్రేణులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, అమరులైనవారికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య,ఓబిసి జిల్లా ఉపాధ్యక్షుడు,కంటే దుర్గయ్య,గట్టుప్పల్ మండల బిజెపి అధ్యక్షుడు రావుల ఎల్లప్ప ,కంటాల బ్రహ్మయ్య,రాపోలు మార్కండేయ,తిరందాసు చక్రపాణి,మాదగాని భిక్షం,కొంగరి పాండు,కర్నాటి వెంకటేశం,దేండె నాగరాజు,ఈడెం రాజు, గుట్టప్పల గ్రామ ప్రజలు స్వచ్ఛంధంగా పాల్గొని నివాళులర్పించారు.

## వరంగల్ రజతోత్ససభను జయప్రదం చేయండి

*గట్టుప్పల్,25ఏప్రిల్,ప్రభాతవార్త:*



కెసిఆర్ ఉధ్యమ పార్టీగా ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు అయినందున ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న రజతోత్సవ భారీబహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు గొరిగె సత్తయ్య కోరారు.ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ 6గ్యారెంటీలు 420 మోసపు హామీ ఇచ్చి ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు.కెసిఆర్ పది సంవత్సరాలు తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమా లను గుర్తు చేసుకుంటూ, అదేవిదంగా మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు చర్చించుకుంటున్నారని తెలిపారు.అందుకే వరంగల్ సభకు గట్టుప్పల్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు,అభిమానులు,పార్టీ కార్యకర్తలు భారీగా తరలి వెళ్లి విజయవంతం చేయాలని తెలిపారు.

## రేషన్ కార్డుల మంజూరుతో ప్రజలు హర్షం

*కొండమల్లేపల్లి,25ఏప్రిల్,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చిన మాట మేరకు నూతన రేషన్ కార్డులను చేస్తుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.నూతనంగా వివాహం అయినవారికి కొత్త రేషన్ కార్డుల మంజూరుతోపాటు,ఇదివరకే వివాహం అయినవారికి కూడా వారి పిల్లల పేర్లు నమోదు అవుతున్నాయని అన్నారు.పది సంవత్సరాలుగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు కాలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ధరఖాస్తులు తీసుకొని అర్హులైనవారికి నూతనంగా రేషన్‌కార్డులుమంజూరు చేసిందని, త్వరలో వాటిని పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## రేషన్ కార్డుల సర్వీస్ ఆన్‌లైన్ చేయాలని ఎమ్మార్వోకి వినతి

*గట్టుప్పల్,25ఏప్రిల్,ప్రభాతవార్త:*



గట్టుప్పల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు రేషన్ కార్డుల సర్వీస్ ఆన్‌లైన్‌లో కాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని ,రేషన్ కార్డుల ఆన్‌లైన్ సర్వీస్ పని చేసేవిదంగా చేయాలని ,ప్రజలకు ఇబ్బందులు పడకుండా చూడాలని గట్టుప్పల్ మండల తహసీల్దార్ కె.రాములు చెరుపల్లి కృష్ణ వినతి పత్రం అందజేశారు.

# ఘనంగా ఉద్దీపన వి. వి. యం పాఠశాల మొదటి వార్షికోత్సవం..

*నకిరేకల్ .ప్రభాత వార్త .ఏప్రిల్ 25*

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వి.వి.యం పాఠశాల మొదటి వార్షికోత్సవ వేడుక గురువారం నాడు నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ స్కూల్ ఏ ప్రవేట్ స్కూల్ కి వ్యతిరేకం కాదు..ఒక్క రూపాయి నెల కిరాయి తీసుకొని వాసవి కళాశాల అద్దెకిచ్చింది వారికి ధన్యవాదాలు ఉద్దీపణ 2014 లోప్రారంభించినం...ఎమ్మెల్యే గా నా జీతం మొత్తం ఐదు సంవత్సరాలు ఉద్దీపణ కే ఖర్చు చేసిననంనియెజకవర్గంలో 100 పైగా పాఠశాలల్లో 110 మంది వాలెంటరీ టీచర్స్ ని పెట్టి ఇంగ్లీష్ మీడియంలో చదువులు చెప్పించాం మా లక్ష్యం పేద విద్యార్థులకునాణ్యమైన విధ్య ఈ నియెజక వర్గంలో ఉన్న పేద విధ్యార్ధులను గొప్ప చదువులు చదివిచటమే నా లక్ష్యం ప్రతీ గ్రామంలో జ్ఞానం కోసం ప్రభుత్వ బడిని కాపాడుకోవాలిఈ స్కూల్ ని వచ్చే సంవత్సరానికి 07 వ తరగతి వరకు ఏర్పాటు చేస్తున్నాం...వచ్చే



2,3 సంవత్సరాల లోపు 10వ వరకు ఉద్దీపణ స్కూల్ విస్తరిస్తాం..ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి ఎస్పీ శరత్చంద్ర పవర్ మాజీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ పూజర్ల శ 0బయ్య మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య చామల శ్రీనివాస్ మున్సిపల్ చైర్ పర్సన్ చౌగొని రజిత శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య కేతేపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ పన్నాల శ్రీనివాసరెడ్డి బిక్షం రెడ్డి యాసారపు లక్ష్మీ వెంకన్న బానోతు వెంకన్న ఘర్షకోటి సైదులు లింగాల వెంకన్న పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ పేదల ఆరోగ్యానికి భరోసా

తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసానిస్తోందని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాకాల రాములమ్మకు రూ. 40వేలు, పెండెం సంధ్యకు రూ. 33వేలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా శుక్రవారం చైర్మన్ తన నివాసంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. ప్రతిఒక్కరు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, పట్ల జనార్దన్, జనపాల శ్రీను, పాకాల దినేష్, మర్రి రమేష్, ఉయ్యాల నరేష్, పోలగోని శంకర్, పాకాల పాకాల చిన్నబుచ్చయ్య, పాకాల మల్లయ్య, గంగాపురం వెంకన్న, పాకాల రమేష్, వసుకుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి!!!

బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు తుమ్మల నాగరాజు రెడ్డి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం చిట్యాల మండల అధ్యక్షుడు తుమ్మల నాగరాజు రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. మాటతప్పని, మడమ తిప్పని నాయకుడని పేర్కొన్నారు. తెచ్చిన తెలంగాణను పదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశారని, దేశంలోనే అగ్రగామిగా నిలిపారన్నారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. రుణమాఫీ, రైతుభరోసా అమలులో ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన ప్రజలు మళ్లీ కేసీఆర్ వైపు చూస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పై బురదజల్లె వారికి సమాధానం చెప్పడానికి రజతోత్సవ సభ వేదిక కానుందని పేర్కొన్నారు. ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించే సభకు మాజీ సీఎం కేసీఆర్ హాజరవుతున్నందున మండలం నుంచి పెద్ద సంఖ్యలో యువకులు, కార్యకర్తలు, నాయకులు తరలిరావాలన్నారు.

# ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

*చిట్యాల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల కై పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి పై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ వద్ద పనులను జిల్లా ఎస్పీ శరత్ చందర్ పవర్ పరిశీలించారు. రహదారి పైన వచ్చే వాహనదారులకు, పాదచారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా సులువుగా వెళ్ళే విధంగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని అధికారులకు తగు సూచనలు చేశారు. పనులను వేగ వంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, చిట్యాల సీఐ నాగరాజు, ఎస్ఐ ఎన్ ధర్మా సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గాజుల సుకన్య . శ్రీనివాస్



**నకిరేకల్. ప్రభాతవార్త. ఏప్రిల్ 25** నల్లగొండ పట్టణం యాదవ సంఘం భవనంలో బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే పర్వతాలు సుగుణ గార్ల కొడుకు నిశ్చితార్థ మహోత్సవంలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్

# హలో కార్మిక చలో వరంగల్

**నకిరేకల్ . ప్రభాతవార్త .ఏప్రిల్ 25** సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు, అన్ని రంగాల కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు, ప్రజా స్వామిక వాదులు, మేధావులు అందరూ ఏప్రియల్ 27న వరంగల్ లో జరిగే తీళిళీ రజతోత్సవ సభలో పాల్గొని విజయవంతం చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యావత్తు కార్మిక లోకం జయప్రదం చేయాలని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (తీళిగిగీ) పక్షాన కోరడం జరుగుతుంది. సిలివేరు ప్రభాకర్ తీళిగిగీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తీళిగిగీ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు,






# నకిరేకల్ లో నిత్యం వెలుగుతున్న వీధిలైట్లు

చూసి చూడనట్లు అధికారుల యంత్రాంగం....

మున్సిపాలిటీ సిబ్బంది.....!!

గత నాలుగు నెలలుగా అన్ని మున్సిపాలిటీ వార్డులో

వెలుగుతున్న వీధిలైట్లు.......

పట్టించుకున్న నాధుడే లేడు.......!!

నకిరేకల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి





**ప్రభాతవార్త నకిరేకల్ ఏప్రిల్ 25** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరం వీధి దీపాలు వెలుగుతున్నాయి ,అని మున్సిపాలిటీ కాలనీ వాళ్లు ఆరోపిస్తున్నారు, వీధి దీపాలు నిరంతరం వెలగడం వల్ల విద్యుత్ వృధా అవుతుందని వీధి దీపాల నిత్యం వెలగడం వల్ల వాటి జీవిత కాలం కూడా తగ్గుతుందని కాళివాసులు పేర్కొన్నారు, విద్యుత్ దీపాలకు ఆన్ ఆఫ్ స్విచ్లు ఉన్నా కూడా వాటికి బందు చేసే పరిస్థితులు లేవని అంటున్నారు, వస్తున్నాయి, ప్రజల మీద భారం పడుతుందని అంటున్నారు, అధికారుల నిరక్ష ్యమ్లు లేక సిబ్బంది ఆలస్యము కూడా తెలియడం లేదని కాలనీ వాళ్లు అంటున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలు రాత్రి వేళలో మాత్రమే వెలిగే విధంగా చూడాలని అలాగే ప్రజాధనం వృధా కాకుండా చూడాలని కాలనీవాసులు గ్రామ ప్రజలు సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# నోటీస్ బోర్డ్ లో కనిపించని స.హా. చట్టం అధికారుల పేర్లు

ఏ అధికారులు ఎప్పుడు వస్తారో

ఎప్పుడు పోతారో తెలియని పరిస్థితి.....!!

దయచేసి నోటీస్ బోర్డ్ లో పేర్లు రాయండి సార్లు.....!!



**ప్రభాతవార్త నకిరేకల్ ఏప్రిల్ 25** నల్గొండ జిల్లా నకిరేకల్ మున్సిపాలిటీ నోటీసు బోర్డులో స.హా. చట్టం అధికారుల పేర్లు లేకపోవడంతో ఎవర్ని సంప్రదించాలో తెలియక అయోమయం నెలకొంది, మున్సిపాలిటీ కమిషనర్, ఏఈ, అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, పట్టణ ప్రజల అవస్థలు పడుతూ స.హా. చట్టానికి కంప్లైంట్ చేయడానికి వెళితే నోటీస్ బోర్డులో సంవత్సరం నుండి ఏ అధికారి నెంబర్ లేకపోవడం గమనార్హం, ఇప్పటికైనా అధికారులు స్పందించి నోటీసు బోర్డులో స.హా. చట్టం అధికారులను పేర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని నకరేకల్ మున్సిపాలిటీ ప్రజలు కోరుచున్నారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ తోనే తెలంగాణ అని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పిట్టంపల్లి,ఇస్మాన్ పల్లి గ్రామాలకు చెందిన సిపిఐఎం, టిఆర్ఎస్ తదితర పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే వీరేశం సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే వీరేశం పార్టీ కండువాలను కప్పి ఆహ్వానిం చారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీలో కొత్త, పాత తేడ లేకుండా అందరిని సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా వీరేశం



వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య గౌడ్ , ఇస్మాయిల్ పల్లి మాజీ సర్పంచ్ పులిగిల్ల అంజయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, మాద సైదులు, పాల్గొనగా పార్టీలో చేరిన వారిలో పెంజర్ల నాగరాజు. రవి పులిగిల్ల కిష్టయ్య జగదీష్ పులిగిల్ల కృష్ణకుమార్ తదితరులు ఉన్నారు.

# కేతపల్లి మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

### ఎల్కతుర్తిలో జరగబోతున్న రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుంది



**ప్రభాతవార్త కేతేపల్లి ఏప్రిల్ 25** నల్గొండ జిల్లా కేతేపల్లి మండలంలో చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఉద్యమ పార్టీగా మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం రాజకీయ పార్టీగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసింది, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ ప్రజల ఇబ్బందులను చూసి ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడి తెలంగాణాను సాధించారు, రజతోత్సవ సభ తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పతనం ప్రారంభమవుతుంది,కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బోగస్ అని తేలిపోయింది, టీఆర్ఎస్కా. బీఆర్ఎస్కా సభ అనేది మీకు ఎందుకు,కేసీఆర్ సభ కోసం ప్రజలు వస్తున్నారు, పార్టీలకు అతీతంగా సభకు వచ్చేందుకు ప్రజలు కదులుతున్నారు, దాన్ని కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేక పోతున్నారు ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష, ఎల్కతుర్తిలో సభలో కేసీఆర్ మాటలు వినేందుకు యావత్ తెలంగాణ ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్దంగా ఉన్నారు, ఒక దానం నాగేందరే కాదు కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యే కూడా కేసీఆర్ గుమ్మం కాడా కావలి కాసే రోజులు వస్తాయి, సీఎం రేవంత్రెడ్డి ప్రజలకు భయపడి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదు,కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి,వరంగల్ సభతో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు రావడం ఖాయం,రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పాలన రావాలని కోరుకుంటున్నారు,రాబోయే రోజుల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ విజయం తథ్యం,రెండు పర్యాయాలు సీఎంగా ఉన్న కేసీఆర్ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపాడు,బీఆర్ఎస్ అధినేత మాజీ అధ్యక్షతన నిర్వహించే రజతోత్సవ సభకు నియోజకవర్గ ప్రజలు తరలిరావాలని అన్నారు, మాజీ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కితేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకటరెడ్డి, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు వేణు మాధవరెడ్డి, పల్లె విజయ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాన్ని 50వేల ఆర్థిక సహాయం అందజేత

### బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**పెద్ద అడిశర్లపల్లి, 25 ఏప్రిల్ ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేశ్వరం శ్రీనివాసచారి కూతురి వివాహానికి 50వేల రమావత్ మధు, రమావత్ హరి 5వేల ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారి చేతుల మీదుగా అందించారు. వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యెల్గూరి వల్లపు రెడ్డి, రేటినేని ముత్యపు రావు, మాజీ వైస్ ఎంపీపీ ఆర్వపల్లి సరితనరసింహ, బీసీసెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, మాద సుధాకర్ గౌడ్, ఎర్ర యాదగిరి, రాయన బోయిన శ్రీను, రమావత్ హరి, రంగా, పేర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మార్వో...

*చింతపల్లి ఏప్రిల్ 25 ప్రభాత వార్త :*



మండల కేంద్రంలోని పిబిసి ( ప్రాజెక్ట్ బెనిఫిట్ కమిటీ) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మార్వో రమాకాంత్ శర్మ సందర్శించారు. కొనుగోలు ప్రక్రియను రికార్డులను పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.!!ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ. ఇప్పటివరకు 106 మంది రైతుల వద్దనుండి 12566బ్యాగ్స్ 5026.40 టన్నుల ధాన్యన్ని కొనుగోలు చేసినట్టు తెలిపారు..రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సూచించారు...వారివెంట రెవిన్యూ సిబ్బంది ప్రశాంత్,శివ, తదితరులు పాల్గొన్నారు...

# వరంగల్ రజితోత్సవ బహిరంగ సభను.. విజయవంతం చేయాలి.

### నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్గొండ .ఏప్రిల్ 25. ప్రభాతవార్త** నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణ కమిటీ.. భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మొదట పానగల్ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద జెండా ఊపి.. కంచర్ల భూపాల్ రెడ్డి బైక్ ర్యాలీ ప్రారంభించారు.. ఈ బైక్ ర్యాలీలో.. పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు.. పహల్గామ్ ఉగ్ర దాడికి నిరసనగా... నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు.ర్యాలీ రామగిరి, ప్రకాశం బజారు, దేవరకొండ రోడ్ పాత బస్తి మీదుగా గడియారం సెంటర్ వరకు సాగింది నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్.. మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ లు అభిమన్యు శ్రీనివాస్,



మారగోని గణేష్ రావుల శ్రీనివాస్ రెడ్డి , సయ్యద్ జాఫర్, జమాల్ ఖాద్రి, మెరుగు గోపి, దండంపల్లి సత్తన్న, సూర మహేష్, రంజిత్ వింజమూరు లక్ష్మణ్, పెరికే యాదయ్య కంకణాల వెంకటరెడ్డి పార్టీ ముఖ్య నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నల్లగొండ వార్త


# 27న ఆదర్శ పాఠశాల లో ప్రవేశ పరీక్ష

*డిండి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*

డిండి మండలం స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల లో ఈ విద్యా సంవత్సరం 20252026 కు గాను 6వ తరగతికి 100 సీట్లకు,7,8,9,10 తరగతులకు మిగిలిన సీట్లకు ఈ నెల 27 న, ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డి.నారాయణరెడ్డి ఒక ప్రకటన లో పేర్కొన్నారు. హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. 27న 6వ తరగతి విద్యార్థులకు ఉదయం10 గంటల నుండి 12 గంటల వరకు 7వ,8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4గంటలవరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. సందేహాలకు 9490696989 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.

# జస్టిస్ షమీమ్ అక్తర్ నీ మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

*నల్గొండ ప్రభాతవార్త ఏప్రిల్ 25*



ఒకరోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర మానవ హక్కుల చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేస్తున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

# నల్గొండ గడియారం సెంటర్లో కొవ్వొత్తుల ర్యాలీ

*నల్గొండ . ఏప్రిల్ 25. ప్రభాతవార్త.*




నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ గడియారం సెంటర్లో పెద్ద ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ... పాకిస్తాన్ ప్రేరిత ఉగ్రవాదుల అమానుష దారుణకాండను.. ప్రపంచంలోని ప్రతి ఒక్కరు ఖండించాలని. ఉగ్రవాదులను భారతదేశం నుండి తరిమికొట్టే విధంగా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వానికి మద్దతు ప్రకటించాలని కోరారు పహల్గామ్ ఉగ్ర దాడికి నిరసనగా... నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీలో భారీ ఎత్తున పాల్గొన్నారు.రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్.. మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ లు అభిమన్యు శ్రీనివాస్, మారగోని గణేష్ రావుల శ్రీనివాస్ రెడ్డి ,యుగంధర్ రెడ్డి సయ్యద్ జాఫర్, జమాల్ ఖాద్రి, మెరుగు గోపి, దండంపల్లి సత్తన్న, సూర మహేష్, రంజిత్,బొజ్జ వెంకన్న షాంసుందర్, స్వామి, వింజమూరు లక్ష్మణ్, పెరికే యాదయ్య కంకణాల వెంకటరెడ్డి యాట జయప్రద రెడ్డి మామిడి పద్మ కొంద్ర స్వరూప షాంసుద్దీన్,పేర్ల అశోక్, ముఖ్య నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రైతులకు వరం భూభారతి చట్టం

## భూ సమస్యల పరిష్కారానికి ఉచిత న్యాయ సహాయం: కలెక్టర్



నడిగూడెం, ఏప్రిల్ 25, (ప్రభాతవార్త): భూ సమస్య ల పరిష్కారం కొరకు రైతులకి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సహాయం అందజేస్తుందనిజిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య పంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు ను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని వైఫల్యాలను గుర్తించి ఎలా పరిష్కారం చేయాలో తెలంగాణ ప్రభుత్వం ఆలోచించి గౌరవ ముఖ్యమంత్రి ధరణి పై కమిటీ వేసి 18 రాష్ట్రాలలో పరిశీలించి నిపుణులు, రిటైర్డ్ రెవిన్యూ అధికారులు, మేధావులు, సలహాలు సూచనలు తీసుకొని ముసాయిదాను తయారుచేసించి పబ్లిక్ డోమైన్ లో పెట్టి ప్రజల నుండి అభిప్రాయాలు, సూచనలు సేకరించి అద్భుతమైన భూ భారతి చట్టం రూపొందించి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రియల్ 14 న భూ భారతి చట్టం ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించి 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్ చేపట్టడం జరిగిందని, తదుపరి జిల్లాకి ఒక్క మండలం లో అమలు చేసి ఇంకా ఏమైనా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయో గుర్తించి భూ భారతి పోర్టల్ లో తగు మార్పులు చేసి తర్వాత జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అమలు చేయటం జరుగుతుందని తెలిపారు.గతంలో గ్రామ స్థాయి లో భూ సమస్యలను పరిష్కరించేందుకు వి ఆర్ ఓ, వి ఆర్ ఎ లు ఉండే వారని ధరణి చట్టం అమలులోనికి వచ్చిన తర్వాత వి



ఆర్ ఓ వ్యవస్థ రద్దు కావటం తో నాలుగున్నర సంవత్సరాలుగా రైతులు భూ సమస్యలకి ఎవరికీ చెప్పాలో తెలియక తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయాల చుట్టూ తిరిగితే మా దగ్గర అధికారాలు లేవని కలెక్టర్ దగ్గరికి వెళ్ళాలి అని చెప్పేవారని మారుమూల ప్రాంతం నుండి సూర్యాపేటకి రావాలంటే చాలా ఇబ్బంది పడ్డారని తెలియజేశారు. భూ భారతి చట్టం అమలులోకి రాగానే వెంటనే భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు రూల్స్ తయారు చేసారని రెవిన్యూ వ్యవస్థ బలపర్చేందుకు అధికారాలు వికేంద్రికరణ చేస్తూ ప్రతి గ్రామానికి గ్రామ పాలనాధికారులను నియమించటం జరుగుతుందని తెలిపారు.పాత పాస్ పుస్తకం లో భూమి ఉన్నవారికి, విస్తీర్ణం మొత్తం నమోదు కానీ వారు భూ భారతి ద్వారా సమస్యలు పరిష్కారం అయి వారి పేర్లు రికార్డులలో నమోదు చేసి పాస్ పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు.రైతులు వ్యవసాయం గురించి ఆలోచించాలి కానీ భూమి హక్కులు గురించి ఆలోచించ కూడదు అని ప్రభుత్వం అన్ని భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం రూపకల్పన చేసారని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ భూ భారతి రైతులకి వరం లాంటిది అని పేర్కొన్నారు.ఒక తెల్ల కాగితం ద్వారా పెద్ద మనుషుల మధ్య కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధికరణ చేయుటకి సాదాబైనామా ద్వారా 2020 లో దరఖాస్తులు స్వీకరించారు కానీ ధరణి చట్టం వల్ల అమలు కాలేదు.ఇప్పుడు భూ భారతి ద్వారా సాదాబైనామా ధరఖాస్తులు ఆర్డీఓ క్షేత్ర స్థాయి లో పరిశీలించి న్యాయమైన వాటిని క్రమబద్ధీకరించి పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేస్తారని తెలిపారు.ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అసైన్మెంట్ కమిటీ లు వేసి రక్షి ంచటం జరుగుతుందని తెలిపారు.ధరణిలో ఒకరి భూమిపై కోర్ట్ కేసు ఉంటే ఆ సర్వే నెంబర్ అంత నిషేధిత జాబితాలో బ్లాక్ చేయటం జరిగిందని భూ భారతి లో మాత్రం కోర్ట్ వివాదం ఉన్న భూమి మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచటం జరుగుతుందని తెలిపారు.వారసత్వం భూములు పట్టా మార్పిడి చేసేటప్పుడు కొంత మంది వారసులు మాత్రమే వచ్చి భూమిని పట్టా చేపించుకునే వాళ్లు అని తర్వాత మిగిలిన వారసులు వచ్చి మాకు తెలియకుండా కొంతమంది మాత్రమే పట్టా చేపించుకున్నారని పిర్యాదు చేస్తే మా పరిధిలో లేదు కోర్ట్ ద్వారా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ లు చెప్పేవారు అని కానీ భూ భారతి ద్వారా తహసీల్దార్ వద్ద ఏమైనా తప్పు జరిగితే ఆర్డీఓ కి, ఆర్డీఓ వద్ద తప్పు జరిగితే కలెక్టర్ కి అప్పీల్ చేసేలా రెండు అంచెలా అప్పీల్ వ్యవస్థను భూ భారతిలో పొందుపర్చారని అన్నారు.తదుపరి అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి భూ సమస్యలు పరిష్కరించేందుకు సరళంగా, సులభంగా అర్థం అయ్యేలా భూ భారతి చట్టం రూపొందించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ధరణి అమలు తర్వాత వి ఆర్ ఓ, వి ఆర్ ఎ లు రద్దు కావటం, తహసీల్దార్ లకి అధికారాలు లేకపోవటంతో చిన్న చిన్న సమస్యలు ఎవరికీ చెప్పాలో తెలియక రైతులు చాలా ఇబ్బంది పడ్డారని , ప్రతి చిన్న సమస్యకి సూర్యాపేట వచ్చి పిర్యాదు చేయాలంటే చాలా ఇబ్బంది పడ్డారని తెలిపారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థ బలపర్చేందుకు జిల్లాలో 279 మంది గ్రామపాలనాధికారులు రాబోతున్నారని సమస్యలు గ్రామ స్థాయి లోనే పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయగానే సర్వే మ్యాప్ ని పాస్ పుస్తకంలో ప్రింట్ ఇస్తారని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరించేలా జూనియర్ అసిస్టెంట్ నుండి కలెక్టర్ వరకు రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో శిక్షణ నిర్వహించడం జరిగిందని తెలిపారు.కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ పిపిటి ద్వారా భూ భారతి చట్టంను రైతులకి క్లుప్తంగా సెక్షన్ ల వారీగా వివరించారు.నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.నీలం శైలజ భర్త లింగయ్య ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి పునాది పూర్తి అవ్వగానే లక్ష రూపాయలు అకౌంట్ లో పడినాయా అని అడగగా లక్ష రూపాయలు వచ్చాయని సంతోషంగా కలెక్టర్ కి తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సూర్యనారాయణ, మండల స్పెషల్ అధికారి సతీష్ కుమార్, తహసీల్దార్ సరిత,ఎంపిడిఓ సంజీవ య్య,మార్కెటింగ్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ,ఎడిఏ యల్లయ్య,పిఎసి ఎస్ చైర్మన్లు కొల్లు రామారావు, రాజేష్, ,పంచాయతీ కార్యదర్శిలు ఉమారాణి, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ మృతుల ఆత్మశాంతికి ముస్లింల ప్రత్యేక ప్రార్ధన

**- పట్టణంలో భారీ ఉగ్రవాద నిరసన ర్యాలీ**

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త



ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని అంత మొందించాలని సోదరభావం, మానవతా విలువలే గొప్పవని అబ్దుల్ రహీం మౌలానా అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ ఉస్మానియా మజీద్‌లో జుమ్మా నమాజ్ తర్వాత కాశ్మీర్ పహ ల్గాంలో ఉగ్రదాడిలో చనిపోయిన పర్యాటకుల ఆత్మశాంతికై పట్టణ ముస్లింలు ముఫ్తీ మహ్మద్ గౌసిద్దీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఉస్మానియా మసీద్ సెంటర్ నుంచి ఇందిరా సెంటర్ వరకు ఉగ్రవాదం నశించాలి.. శాంతి నెలకొనాలి అంటూ ప్లకార్డులు ప్రదర్శించడంతోపాటు జాతీయ జెండాలతో ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించి మరణించిన వారి ఆత్మశాంతికై 2 నిమిషాలు మౌనం పాటించారు. రహీం మౌలానా మాట్లాడుతూ భారతదేశం అనేక మతాల, జాతులతో భిన్నత్వంలో ఏక త్వం ఉన్న సెక్యులర్ దేశం అని, పక్క దేశాలకు చెందిన ఐఎస్ఐ ప్రేరేపిత ఉగ్రవాదులు దేశంలో మత సామరస్యాన్ని చెడగొట్టడానికి చేస్తున్న అల్లర్లు, మారణ హోమం సరైన విధానం కాదని, భార తదేశంలో ఉగ్రవాదులు చేస్తున్న చర్యలను పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇంటిలిజెన్స్ వర్గాలకు ఉగ్రదాడి జరుగుతుందని ముందే హెచ్చరిక వచ్చినా కేంద్ర ప్రభుత్వ నిఘా వర్గాలు పట్టించుకోకపోవడం వల్ల అమాయకులైన పర్యాటకులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రదాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు దాడిలో మరణిం చిన, గాయపడిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సహాయం కల్పించి ఆ దుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి. అజీజ్ పాషా, ఎండి. నిజాముద్దీన్,అబ్దుల్ మజీద్, మన్సూర్ అలీ,సయ్యద్ ర ఫీ,నవాబ్ జానీ, లైటింగ్ జానీ,ఎస్‌డి. మున్నా, రహమతుల్లా, రజాలి బాబా, లతీఫ్,మజీద్, రహీం,ఎస్‌కె. లతీఫ్, అస్రఫ్ అలీ,యూసుఫ్, జిలానీ,దస్తగిరి, సలావుద్దీన్, ముస్తఫా, మీరా,ఇమ్రాన్, బషీర్, బాషుమియా,మొయిన్,రషీద్,సలీం,ఖాసిం,ఇబ్రహీ

## జూనియర్ సివిల్ జడ్జిగా షేక్ ఆయేషా పర్వీన్

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా షేక్ ఆయేషా పర్వీన్ ను నియమిస్తూ హైకోర్టు విజిలెన్స్ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సత్తుపల్లిలోప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తున్న షేక్ ఆయేషా పర్వీన్‌ను హుజూర్‌నగర్ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా రాష్ట్రంలో 73 మంది న్యాయమూర్తులబదిలీలో భాగంగా నియమించారు. బదిలీ అయిన న్యాయమూర్తి మే 1లోగా నూతన పదవీ బాధ్యతలు స్వీక రించాలని హైకోర్టు విజిలెన్స్ రిజిస్ట్రార్ ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన యూత్ అధ్యక్షులు సంతోష్

రాజాపేట, ప్రభాతవా ర్త



రఘునాథపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ యువజన మండల అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ శుక్రవారం టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను తన నివాస గృహం లో కలిశారు.

# హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాంరెడ్డి ఎన్నిక

**- 41 ఓట్ల మెజార్టీతో సాముల రాంరెడ్డి విజయం**

**- అన్ని పదవులు గెలుపొందిన సాముల ప్యానెల్**

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ 2025-26 సంవత్సరానిక శు క్రవారం నిర్వహించిన ఎన్నికల్లో సీని యర్ న్యాయవాది, మాజీ అధ్యక్షుడు సా ముల రాంరెడ్డి ప్రత్యర్థి జక్కుల వీరయ్యపై 41 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. మొత్తం 83 మంది అసోసియే షన్ సభ్యులకు 82 మంది న్యాయవాదులు ఓటు హక్కును వినియోగించుకోగా రాంరెడ్డికి 61 ఓట్లు, జక్కుల వీరయ్యకు 20 ఓట్లు వచ్చాయి. ఒక ఓటు చెల్లు బాటు కాలేదని ఎన్నికల అధికారులు ఎం.ఎస్. రాఘవ రావు, వట్టికూటి అంజయ్యలు తెలిపారు. ఉపాధ్యక్ష పదవికి పోటీ చేసిన జక్కుల నాగేశ్వరరావు తన ప్రత్యర్థి కుక్కడపు సైదులుపై 31 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసిన చెనగాని యాదగిరిగౌడ్ తన ప్రత్యర్థి భాక్య నాగేశ్వరరావుపై 41 ఓట్ల మెజార్టీతో గెలిచారు. జాయింట్ సెక్రటరీగా కొట్టు సురేష్ తన ప్రత్యర్థి మద్దుల నాగేశ్వరరావుపై 49 ఓట్ల మెజార్టీతో, కోశాధికారిగా ఉప్పల గోపాలకృష్ణమూర్తి తన ప్రత్యర్థి నీలంవిజయదుర్గపై 53ఓట్ల మెజార్టీతో, గ్రంధా లయ కార్యదర్శి పదవికి జరిగిన ఎన్నికలో చిత్రం విశ్వ నాధం కొంతం శ్రీనివాసరెడ్డిపై 17 ఓట్ల మెజార్టీతో, క్రీడల మరియు సాంస్కృతిక కార్యదర్శిగా గొల్లగోపు నవీన్ ప్రత్యర్థి గుగులోతు వెంకటేష్ నాయక్‌పై 63 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.కార్యవర్గ సభ్యులుగా అధ్యక్షుడిగా ఎన్నికైన రాంరెడ్డి ప్యానెల్ నుంచి పోటీ





చేసిన ధూళిపాల శ్రీనివాసరావుకు 68, గొట్టె ప్రశాంత్‌కు 64, కొంతం నాగార్జున 67, షేక్ సైదాహుస్సేన్ 72, చిట్టిప్రోలు రమేష్‌కు 70, బాణోతు శంకర్‌నాయక్ 9, షేక్ మౌలాలి 21, రామినేని వెంకటేష్ 10ఓట్ల మెజార్టీతో ప్రత్యర్థులపై విజయం సా ధించినట్లు ఎన్నికల అధికారులు ఎం.ఎస్. రాఘవరావు, అంజయ్యలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు రాంరెడ్డికి, ఇతర పదవులకు

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

ఆలేరు ఏప్రిల్ 25 ప్రభాతవార్త

దక్షిణ కాశ్మీరులోని పహల్గంలో హిందువులపై దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు దేశంలో మరెప్పుడూ పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆలేరు ముస్లిం లు డిమాండ్ చేశారు. జమ్ము కాశ్మీర్లో హిందువులపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం ఆలేరు ముస్లిం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పట్టణంలోని మజీద్ నుండి బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించా రు. ఈ సందర్భంగా కాశ్మీర్ ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో ఎం ఏ ఎగ్బల్, మాజీ ఎంపీటీసీ జైన్, ఖలీల్, ఎండీ సలీం, గౌస్, రఫీ, అఫ్సార్, ఎండీ బాబా,హుజు బాయ్,ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా నివారణకు కృషి చేద్దాం

తిపురారం. ప్రభాతవార్త.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమల వ్యాప్తిని నియంత్రించి మలేరియా జ్వరాల కృషి చేద్దామని మండల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాతంగి వెంకయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా, డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి మలేరియా నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా భాగస్వాదించుకునే ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతమవుతాయని అందులో భాగంగానే వైద్యారోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామాలలో ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి మురుగు కాలువల శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత



పై ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో , వైద్యారోగ్య సిబ్బంది పుట్ట గోపాల్ రెడ్డి, నూర్జహాన్, లీలావతి, సరోజ, మీనా, జీవిత,యాదమ్మ హైమావతి తదితరులున్నారు.

## మిర్యాలగూడ వార్త

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఏఈ అమర్‌సింగ్‌నాయక్

మిర్యాలగూడ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



ఈనెల 26న మిర్యాలగూడ మండలం తడకమళ్ల సబ్ స్టేషన్‌లో పరిధిలో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా తక్కెళ్లపాడ్, తడకమళ్ల, నర్సింహులగూడెం,మైనంవారిగూడెం, దుబ్బతండా, జేత్యాతండా, దొండవారిగూడెం, బండమీదిగూడెం, జగ్యాతండా, సామ్య తండా, కామేపల్లి తదితర గ్రామాలకుశనివారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న మిర్యాలగూడ మండల విద్యుత్ ఏఈ అమర్‌సింగ్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల గృహ, వాణిజ్య, వ్యవసాయ, పరిశ్రమల వినియోగదారులు గమనించి విద్యుత్ అధికారులకు సిబ్బందికి సహకరించి మెరుగైన, నాణ్యమైన సేవలు పొందాలన్నారు.

## సూర్యాపేటలో కొవ్వొత్తుల ర్యాలీ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)




జమ్మూకాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, జిల్లా మహిళ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు పేర్కొన్నారు. ఉగ్రవాదుల దుర్మార్గపు చర్యకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీగా బయలు దేరి నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తులతో అమరులైన వారి ఆత్మశాంతికి మౌనం పాటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.బిజెపి ప్రభుత్వం చేతగానితనం కారణంగానే ఉగ్రదాడులు జరుగుతున్నాయని ఆక్షేపించారు. ఉగ్రవాదులు ఎక్కడో దాక్కొని అమాయకులైన ప్రజల పైన తుపాకీ తూటాలు ఎక్కు పెట్టడం నీతిమాలిన చర్య అని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్లో శాంతిభద్రతలను పునరుద్ధరించామన్న మోడీ, అమిత్ షా ప్రచారం బూటకమని తేలిపోయిందన్నారు.అమాయక పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను మట్టి కరిపించాలన్నారు.పర్యాటకులపై దాడి చేయడం చాలా బాధాకరమన్నారు.దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. పాకిస్తాన్ తీవ్రవాదులు శిక్షి ంచాలని నినాదాలు చేశారు. పెహల్గామ్‌లో ఉగ్రదాడిలో మరణించిన వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీం,కరిముల్లా జావిద్ బేగ్,పోలగాని బాలు గౌడ్,చింతమళ్ళ రమేష్, అన్నమయ్య రాము, సిద్దిక్,బొడ్డు సాయి,కస్తూరాజు రమేష్,కోడి శివ యాదవ్,మద్దే బోయిన శ్రీనివాస్, తిరుమలేష్, బొజ్జ సంజయ్,ఆలేటి మాణిక్యం,నాగుల వాసు, అయూబ్ ఖాన్, పందిరి మల్లేష్, పిడమర్తి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు

తహసీల్దార్ సురేష్ కుమార్.

మాడుగులపల్లి, ఏప్రిల్ 25ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన, భూ భారతి,ఆర్ఓఆర్ 2025 చట్టం పై ఈ నెల27 తారీఖున మండల కేంద్రం లోని, వి ఎస్ గార్డెన్ లో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనైనదని,ఈ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి, సాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్,అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ్ లు, హాజరువుతు న్నందున ఈ కార్యక్రమానికి మండల పరిధిలో ని రైతులందరు, హాజరై చట్టం పై అవగాన పెంచుకొని, భూ సమస్యపరిష్కారానికి అవగహన కలిగి ఉండాలని తహసీల్దార్ సురేష్ కుమార్ పత్రిక ప్రకటన లో తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్‌తో టైర్ రిట్రేడ్‌షాప్ దగ్ధం

మిర్యాలగూడ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

పట్టణంలోని హనుమాన్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్‌తో టైర్ రిట్రేడ్‌షాప్ దగ్ధమైంది.ఫైర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..విజయలక్ష్మి టైర్ రీట్రేడింగ్ షాపులో శుక్రవారం తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు చెలరేగిషాపులో ఉన్న టైర్లు రిబ్బర్ దగ్ధమై దట్టమైన పొగలు అలుముకున్నాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపకశాఖకు సమాచారంఇవ్వగా ఫైర్ ఇంజన్‌తో వచ్చిన సిబ్బంది మంటలు ఆర్పివేశారు. ఒక్కసారిగా మంటలు చుట్టు ప్రక్కలకు వ్యాపిస్తుండదంతో స్థానికులుభయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగనప్పటికీ సుమారు 15లక్షల వరకు ఆస్తినష్టం జరిగిందని టైర్ల షాపు యాజమాని మచ్చ శ్రీను తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## చలో వరంగల్..

.బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య.

మాడుగులపల్లి, ఏప్రిల్ 25ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించిన,టీఆర్ఎస్ ఇప్పటి బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, వరంగల్ లోని ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహి రజతోత్సవ మహా సభను విజయవంతం చేయుటకై, మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు భారీ ఎత్తున తరలిరావాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య పిలుపునిచ్చారు.

## అర్హులైన పేదలందరికీ మంజూరు చేయాలి



తిపురారం. ప్రభాతవార్త.

రాజకీయాలకతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలంటూ బారాస మండలం మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవోకున్ రెడ్డి విజయ కుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన, ఇతర త్రా సందర్భాల్లో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల జాబితాను పారదర్శకంగా రూపొందించి అర్హులైన వారందరికీ మంజూరు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య, నాయకులు అనుముల శ్యాంసుందర్ రెడ్డి, మజ్జిగపు వెంకట్ రెడ్డి, బై రం కృష్ణ, దస్తగిరి, నగిరి వెంకన్న, సయ్య ద్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఐకెపి కేంద్రంలో డ్రగ్స్ నిర్మూలనపై ప్రభుత్వ ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం

మద్దిరాల /ఏప్రిల్ 25:ప్రభాతవార్త:



మండల పరిధిలోని గోరంట్ల గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రాచకొండ ప్రభాకర్ డ్రగ్స్ నిర్మూలనకు వినూత్న ప్రచారం చేస్తున్నారు మండలం లో ని ఐకేపీ కేంద్రంలో మద్యపానం ధూమపానం ఆరోగ్యానికి హానికరం, డ్రగ్స్ వద్దు ప్రాణమే ముద్దు నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలను పంచుతూ వినూత్న ప్రచారం పిల్లలు పెద్దలు డ్రగ్స్ కు మద్యానికి బానిస కాకూడదనిప్రచారం చేశారు తన స్నేహితునికి మద్యం బానిసై అనారోగ్యంతో మరణించడంతో మన స్థాపన గురైన ఉపాధ్యాయుడు ప్రజలకు అవగాహన కల్పిస్తూ విచిత్ర వేషధారణతో ప్రచారం నిర్వహిస్తున్నాడు

## వ్యవసాయ మార్కెట్లో చలివేంద్రం ప్రారంభం.

తిరుమలగిరి ఏప్రిల్ 25 ప్రభాతవార్త.

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మార్కెట్ కు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతుల శ్రేయస్సు మరియు మార్కెట్లో పనిచేసే కార్మికుల వారి దాహం తీర్చుటకు ఎండలు ఎక్కువగావడంతో మార్కెట్కు వచ్చిన వారికి తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా వారి సమస్య ఆలోచించి శుక్రవారం నాడు తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యెల్సొజు చామంతి నరేష్ గార్ల చేతుల మీదుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లురాపాక సోమేష్ ఎండి హఫీజ్ వేణురావు నాయకులు గిలకత్తుల రాము గౌడ్ మరియు వ్యాపారస్తులు కార్మికులు మరియు కార్యాలయ



# రేపటి వరంగల్ సభను జయప్రదం చేద్దాం: లింగయ్య యాదవ్

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త : ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ బడుగు ల లింగయ్య యాదవ్ అన్నారు. పార్టీ బహిరంగ సభ విజయవంతం కోరు తూ హుజూర్ నగర్ పట్టణంలో సభ విజయవంతం కోసం వాల్ పెయింటిం గ్ కార్యక్రమం నిర్వహించి మాట్లాడు తూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసి ఆర్ అధ్యక్షతన ఈనెల 27 న జరి గే వరంగల్ సభ కోసం యావత్ తెలం గాణ ఎంతో ఆత్రుతంగా ఎదురుచూ స్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభు త్వం చేస్తున్న అరాచక పాలనతో ప్రజలు విసిగి పోతున్నారన్నారు. మళ్లీ కేసీ ఆర్ సారే కావాలంటూ సోషల్ మీడి యాలో పోస్టుల తో ఆహ్వానిస్తున్నార ని




అన్నారు. రైతుల వద్ద తెలంగాణలో ధాన్యం కొనుగోలు చేసే ప్రభుత్వ ఐకెపి సెంటర్లు లేకపోవడం వల్ల రైతులు మ ద్దతుధర లేక ఇబ్బందులు పడుతు న్నారన్నారు రాష్ట్రంలో విద్యుత్ కోత లతో ప్రజలు, రైతులు పారిశ్రామి కవేత్త లు అల్లాడుతున్నారన్నారు. ఆరు అబ ద్ధాల హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్ర భుత్వం ఈరోజు ప్రజలపై మోయలేని భారాన్ని మోపు తూ తీవ్ర ఇబ్బందులకి గురిచేస్తుంద న్నారు. కాంగ్రెస్ మంత్రులు ముఖ్యమంత్రి కి సంపాదన మీద యా వ తప్ప ప్రజల సంక్షేమం పట్టడం లేద న్నారు. కెసిఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం వెలిగిపోయిందని, ఇప్పుడు వెలవెల బోతుందని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపి సరైన గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఆదివారం 27న వరంగల్ లో జరిగే 25 బిఆర్ఎస్ పార్టీ 25 వసం తాల రజతోత్సవ కెసిఆర్ సభకు ఊరు వాడ మేము స్వచ్ఛందంగా కదలి వ స్తా మంటూ సిద్ధమవుతున్నారని తెలి పారు. ఈ ప్రచార కార్యక్రమం లో పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, పచ్చిపాల ఉపేందర్, మ లిదశ ఉద్యమకారులు దొడ్డ నరసిం హారావు, నాయకులు రామిశెట్టి రా ము పారేపల్లి నరసింహారావు, జడ అంజి యాదవ్, కారింగుల చుక్కయ్య అమర బోయిన నాగరాజు, పండగ కొరివి వీరయ్య, దుర్గాప్రసాద్ తదిత రులు పాల్గొన్నారు

# మెగా ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

నేరేడుచర్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త నేరేడుచర్ల లయన్స్ క్లబ్, మిర్యాలగూడ జ్యోతి ఆసుపత్రి సహకారంతో శుక్రవారం స్థానిక స్టార్ ఆసుపత్రిలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిభిరాన్ని మున్సిపల్ కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి ప్రారంభించారు. పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య పరీక్షలు ఉచితంగా చేయడం అభినందనీయమన్నారు. ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు ఉచితంగా లభిస్తాయని పేద మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్య పరీక్షలు అందుతున్నాయని పేర్కొన్నారు, వీటిని ప్రజలు



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, డాక్టర్ ముప్వ రామారావు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే గుండెపోటు వల్ల మరణాలు పెరిగిపోతున్నాయని తెలిపారు. ముందుగానే గుర్తించి సరైన సమయంలో సరైన వైద్యం అందిస్తే ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చన్నారు. గుండె, గ్యాస్ట్రో, కిడ్నీ, మోకాళ్ళ నొప్పులు వంటి ఆరోగ్య సమస్యలపై వచ్చిన రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి యూసుఫ్, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి. చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు. పూర్ణ చంద్రారెడ్డి. మాశెట్టి సైదయ్య, బసవకోటేశ్వరరావు, చిత్రం విశ్వనాథం, చిలక రాజు శీను, వెంకట్ రెడ్డిఎస్ కె సైదా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## పరిసరాల శుభ్రతతో దోమల కట్టడి

హుజూర్‌నగర్ రూరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:




దోమలు ప్రజల అనారోగ్యా నికి ప్రధాన కారణమని వ్యాధులు ప్రభలకుండా పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారంలింగగిరి గ్రామంలో పీహెచ్సీ సిబ్బంది, గ్రామప్రజల తో కలిసి ర్యాలీ నిర్వహించారు. దోమల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్త లు తదితర అంశాలపై ప్రజలకు అవగాహనా కల్పించారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా లాంటి ప్రాణాంతక జబ్బుల బారినపడకుండా ఉండాలంటే దోమల వ్యాప్తిని అరికట్టాలని అన్నారు. ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ పద్మ, నూర్జహాన్‌బేగం, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, అలివేలుమంగ, వరలక్ష్మి, ప్రశాంతి, నర్సింగ్ ఆఫీసర్లు మరియమ్మ, శివ, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, ఫార్మసిస్టు ప్రియాంక, ముబారక్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో గోపూజ

హుజూర్‌నగర్ రూరల్, ,ప్రభాతవార్త:

మండలంలోని బూరుగడ్డ శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి క్షేత్రము లో శుక్రవారం గోపూజను ఆలయ అర్చకులు నిర్వహించారు. వేకువజామునే ప్రదాన మూర్తులకు నిత్య



కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం గోపూజ నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. శ్రీ గోదావేణుగోపాల భజన భక్తబృందం ఆలపించిన భజనగీతాలు భక్తులను అలరించాయి. కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, గంధం అంజయ్య, తిపురిశెట్టి హరీష్, మేరీగ కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, అర్చకులు హరీష్ కుమారాచార్యులు, ఈవో లక్ష్మణరావు, కొత్త ప్రవీణ్, రాంబాబు, మణికంఠ, సంజయ్ కుమార్, ప్రదీప్‌వర్మ, అనసూర్యమ్మ, లక్ష్మి, ప్రవళిక, ప్రియాంక, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దిర్శించర్లలో చర్చి ప్రారంభ మహోత్సవం



నేరేడుచర్ల ఏప్రిల్ 25 ప్రభాతవార్త దిర్శించర్ల గ్రామంలో 1.15 కోట్ల రూపాయలతో నిర్మించిన ఉప్పులలేవి పంతులు మెమోరియల్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చిని శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభ మహోత్సవాన్ని నిర్వహించారు, స్టీవెన్స్ బెంజిమెన్ ఉప్పుల, ఎం ప్రభుదాస్, డాక్టర్ రాపోలు కరుణాకర్, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదులు చర్చిని, చర్చిలోని వివిధ విభాగాలను ప్రారంభించారు. పరిసర ప్రాంత సంఘస్తులు అత్యధిక సంఖ్యలో హాజరుకాగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు, ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు రాపోలు నరసయ్య, సంఘ ప్రధాన కార్యదర్శి పాతకోటి రమేష్, పాస్టర్ పల్లె శ్యాం డేవిడ్, జబర్దస్త్ టీం నటులు గడ్డం రాజమోళి, బాబు, నేరేడుచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు, కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, మాజీ సహకార సంఘం చైర్మన్ అనంత శ్రీనివాస్ గౌడ్, గురువయ్య, సుదర్శన్, మాతంగిరవి, వైలేవి, కే వెంకన్న, టి వెంకన్న, ఎన్ రవి తదితరులు పాల్గొన్నారు

## హోటల్లలోపరిశుభ్రత పాటించకపోతే చర్యలు..

**నేరేడుచర్ల, ప్రభాతవార్త:** హోటల్స్, రెస్టారెంట్లు, బేకరీలు, టిఫిన్ సెంటర్లలో పరిశుభ్రత పాటించకపోతే చట్టపరమైన చర్యలుతీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి హెచ్చరించారు, శుక్రవారం పట్టణంలోని పలు హోటల్స్, బేకరీలను అకస్మిక తనిఖీ చేశారు. పరిశుభ్రత పాటించకపోవడం వల్ల వాటిని తిన్న వినియోగదారులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. . పరిశుభ్రత పాటించని రెడ్ బకెట్, పంజాబీ దాబాకు ఐదు వందల చొప్పున జరిమాన విధించారు. ఈకార్యక్రమంలో మేనేజర్ యాకూబ్ పాషా, శానిటరీ ఇన్స్పెక్టర్ షరీఫ్, పర్యావరణ ఇంజనీర్ ప్రవీణ్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు




మేళ్లచెరువు ఏప్రిల్ 25 ప్రభాతవార్త స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వె ంకటేశ్వస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున న్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు ప్రతినిత్యం పోషక ఆహారములు తినాలి

మేళ్లచెరువు ఏప్రిల్ 25 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం జరిగిన పోషణ అభియాన్ పక్షోత్సవ కార్యక్రమాల్లో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దేవిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ఉచితంగా అందజేస్తున్న వివిధ రకాల నాణ్యమైన పోషక ఆహారములను



గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తినాలని, పోషక ఆహారముల వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, అంగన్వాడి కేంద్రాలను, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, చిన్నారులు, తల్లిదండ్రులు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడే ను విజయవంతం చేయాలి

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 25, ప్రభాత వార్త :



మే 1 న హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా జరిగే అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలలో సిపిఎం పార్టీ అనుబంధ అన్ని కార్మిక సంఘాల, యువజన, విద్యార్థి, మహిళా సంఘా ల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి కోరారు. పట్టణంలోని 14 వ వార్డు లో ఇందిరాల రామకృష్ణ అధ్యక్షత న జరి గిన సమావేశంలో పల్లె వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. మేడే కార్మికుల దినోత్సవం సందర్భంగా ప్రతి కార్మిక కర్షకులు పట్టణంతో పాటు అన్ని వార్డు లలో, గ్రామాలలో పార్టీ జెండాలతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కాశ్మీర్ ఉగ్రదాడి లో మృతి చెందిన కుటుంబాలకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘ నంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యు లు దుగ్గి బ్రహ్మం, రేపాకుల వీరస్వామి, రేపాకుల మురళి, ఇందిరాల లక్ష్మి ్మ, ఇందిరాల నరసయ్య, రేపాకుల వెంక న్న, నాగలక్ష్మి ్మ, యశోద, ఆదిలక్ష్మి ్మ, వర లక్ష్మి ్మ, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పిఎంసి నిధులతోపాటు, పలు ఉన్నత పాఠశాల స్కూల్ గ్రాంట్స్ మాయం

*రాజపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త*

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల తల్లిదండ్రుల లక్ష్యాలు నెరవేరేందుకు ప్రత్యేక నిధులను పాఠశాలలకు అందజేస్తుండగా అట్టి లక్షల రూపాయల నిధులను కొంత మేరకు ఖర్చు చేసి అధిక మొత్తంలో డబ్బులను కాజేసిన ట్లు స్పష్టమవుతుంది. ఎన్నో వినూత్న కార్యక్ర మాలకు శ్రీకారం చుడుతూ అట్టి కార్యక్రమాలు విజయవంతం అయ్యేందుకు అవసరమైన నిధు లను ముందుగానే విడుదల చేస్తున్నప్పటికీ లక్ష్యాలు నెరవేరడంలో అడ్డుగా సంబంధిత పాఠ శాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నట్లుగా నిధుల దుర్వినియోగం తో బయటపడుతోంది. జిల్లాలోని 25 ప్రత్యేక పాఠశాలలకు అదనంగా పిఎంసి నిధులు విద్యార్థుల సంఖ్యను ఆధారంగా ఎక్స్పో జర్ టూర్ కోసం రాగా వాటిని నొక్కేసిన ప్రధానో పాధ్యాయులు, ట్రిమ్మింగ్ పేరుతో వచ్చిన డబ్బులు కూడా కాగితాల పైనే ఖర్చు చేశారు. వీటితోపాటు మరికొన్ని ప్రత్యేక నిధులు రాగా అన్ని పాఠశాలలకు ఈ విద్యా సంవత్స రం స్కూ ల్ గ్రాంట్స్ (2024-2025) వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

స్కూల్ గ్రాంటు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ..10000/, ..25000/, ..50,000/, ..75000/.., ....100000/ చొప్పున రెండు విడతలుగా 100!! నిధులు విడుదల అయ్యాయి. . స్పోర్ట్స్ గ్రాంటు ప్రాథ మిక పాఠశాలలకు ..5000/..ప్రాథమికోన్నత పాఠశాలలకు ..10000/.. ఉన్నత పాఠశాలలకు ..25000/ చొప్పున రెండు విడతలుగా నిధులు విడుదలయ్యాయి. సెల్ఫ్ డిఫెన్స్ గ్రాంటు ఉన్నత పాఠశాలలకు, ప్రాథమికోన్నత పాఠశాల లకు ..15000/ చొప్పున మూడు నెలలకు గాను విడుదల చేసారు. సేఫ్టీ సెక్యూరిటీ గ్రాంటు జిల్లాలోని అన్ని పాఠశాలలకు ..500/ చొప్పున విడుదల అయ్యాయి.బడిబాట నిధులు జిల్లాలోని అన్ని పాఠశాలలకు ..1000/ చొప్పున విడుదల వచ్చాయి. స్కూల్ కాంప్లెక్స్ గ్రాంటు ..33000/ చొప్పున 100!! విడుదల చేసారు. ఎం. ఆర్. సి. గ్రాంట్ ..82920/ రెండు విడతలుగా అన్ని మండల కేంద్రాలకు నిధులు వచ్చాయి. పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ విద్యా ర్థికి ..15/ రూపాయల చొప్పున 38 రోజులకు విడుదల చేయడం చేశారు.

యూత్ అండ్ ఎకో క్లబ్ నిర్వహణకు సంబంధించి ఉన్నత పాఠశాలకు ప్రాథమికోన్నత పాఠశాలకు ..5000/ చొప్పున ప్రాథమిక పాఠశాలకు రూపాయలు 3000/ చొప్పున మంజూరి అయ్యాయి. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమానికి సంబంధించి ప్రతి పాఠ శాలకు ..1000/ చొప్పున విడుదల చేశారు. అట్టి నిధులు ఉపాధ్యాయుల అనుమతితో ఖర్చు చేయాల్సి ఉండగా అందుకు భిన్నంగా నిబంధ నలకు విరుద్ధంగా ప్రధానోపాధ్యాయులు డ్రా చేసుకొని మాయం చేసిన విషయం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల లో జరిగిన సంఘటనలతో బయటపడింది. జిల్లాలోని పలు పాఠశాలలు ఇదే తీరులో కొనసాగుతున్నట్లు నిధులు వృధా అయినట్లు స్పష్టమవుతుంది. రాజ పేట బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయురాలు సట్టు జయంత చెక్ పవర్ ఇప్ప సంజీవులు ఉండగా ఉపాధ్యాయులతో సమావే శాలు లేకుండానే బ్యాంకు నుంచి డబ్బులు డ్రా అయ్యాయి.

వాటిని ఖర్చు చేయకుండానే పేపర్ల పైన ఫోటోల రూపంలో నామమాత్రపు కార్యక్రమాలు నిర్వహించి డబ్బులు నొక్కేశారు. ఈ విషయంపై 15 రోజుల నుండి సంబంధిత ఇద్దరు బాధ్యులైన ప్రధానోపాధ్యాయులు జయంత, సంజీవులు లను వివరాలు కోరు తుండగా సరైన సమాధానం చెప్పకుండా వేసవి సెలవులు వచ్చేవరకు మభ్యపెట్టారు. దీంతో కేవలం ఒక రాజపేట ఉన్నత పాఠశాలలోనే 3 లక్షల రూపాయలకు పైగా గ్రాంటు పక్క తోవ పట్టినట్లు తెలుస్తోంది. నిధులు కాజేయడంతో విద్యార్థులకు అన్యాయం జరగడంతో పాటు, చదువు, క్రీడా, ఇతర నైపుణ్యాలు, ప్రతిభ కనప రుచుకునేందుకు విద్యార్థులకు అవకాశం లేకుండా అన్యాయం జరిగిపోయింది.యాదాద్రి భువన గిరి జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలో మంజూరైన గ్రాంటు సంబంధిత ఖర్చుల వివరాలను తెలుసు కోవాల్సిన అవశ్యకత ఏర్పడింది. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, డీఈవో స్పందించి పూర్తి వివరా లను బహిర్గతం చేస్తేనే తప్ప ప్రభుత్వ పాఠశాల లపై నమ్మకం ఏర్పడే పరిస్థితి కనిపించడం లేదు.

## యాదగిరి గుట్ట




## విజయోత్సవ సభ గా మారనున్న వజ్రోత్సవ సభ

*రాజాపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త*



ఈనెల 27వ తేదీన వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తి వద్ద జరిగే పార్టీ 25వ వార్షికోత్సవ సభ విజయోత్సవ సభగా మారనుందని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కెసిఆర్ పిలుపు మేరకు జరగబోయే రజతోత్సవ సభ కు నియోజకవర్గం లోని నాయకులు,కార్యకర్తలు, భారీ ఎత్తున ఆలేరు శాసన మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ ల ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పార్టీ కుటుంబ సభ్యులను కోరారు. ఈ సమావేశంలో మహేంద్ర యువసేన మండల అధ్యక్షుడు బిల్లకుదురు రాజు, మహేంద్ర యువసేన గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపంగ మహేష్, జలసాధన కమిటీ సభ్యులు నాగపురి పుల్లయ్య, టిఆర్ఎస్ మండల కార్యదర్శి గౌడ శ్రీనివాస్, రాజాపేట గ్రామ వార్డు సభ్యులు కర్రె కనకయ్య లున్నారు.

## మండలంలో జై బాపు, జై భీమ్, జై సమ్మిదాన్



*రాజాపేట, ఏప్రిల్ 25 ప్రభాతవా ర్త*

రాజపేట మండలం లోని పాముకుంట, బసంతాపురం గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వీధుల గుండా పాదయాత్ర నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి సాయం

*రాజాపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త*

రాజాపేట మండలం సింగారం గ్రామపంచాయతీ సిబ్బంది బొల్లారం బాలయ్య భార్య బొల్లారం లక్షీ మ్మనరసమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా శుక్రవారం తాజా మాజీ సర్పంచి కర్ల కర్ణాకర్ రెడ్డి రూపాయలు ఐదువేలు ఆర్థిక సాయం అందించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బోనాల వెంకటేశం, ఆకుల శ్రీశైలం, భూపాల్ రెడ్డి, మల్లేశం, చింతల కనకయ్య, సిద్దయ్య, ప్రవీణ్,మన్నె కనకయ్య తదితరులు ఉన్నారు.

## ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

*రాజపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త*

ర్తాజపేట మండలంలోని మండలం ఉపాధి హామీ పనులు ప్రారంభించి, మూడు,నాలుగు నెలలు డబ్బులు రావడం లేదని శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పనులు ప్రారంభించి ఐదు నెలలు గడుస్తున్నా కూడా రోజువారి పని చేసుకుంటూ రికార్డుతే గాని డొక్కానిందని పేదజీవులది నేలకు మూడు నెలలు ఆన్లైన్లో రాకపోతే బ్రతికేది ఎలా అని సందర్భంగా ఆయన ప్రశ్నించారు.ఉపాధి కేంద్ర ప్రభుత్వం డబ్బులు తగ్గించిన డబ్బులు కూడా కనీసం అవసరాలు తీర్చుకొని కోసం ఉపాధి హామీలో పని చేస్తున్న ఉద్యోగస్తులకు నాలుగు నెలల నుండి డబ్బులు రావట్లేదని వెంటనే డబ్బులు విడుదల చేయాలని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డబ్బులు విడుదల చేసేటట్టు పనిచేయాలని ఈ సందర్భంగా ఆయనను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామచంద్రయ్య, లావణ్య, మధు,ఎల్లయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు..

## గూడ్సు రైలు బోగీలో పొగలు...



*ఆలేరు ఏప్రిల్ 25 ప్రభాతవార్త*

స్తింగరేణి నుంచి సనత్నగర్(హైదారబాదు) కు నేలబొగ్గు లోడుతో వెళ్తున్న గూడ్సు రైలులోని ఒక బోగీ నుంచి పొగలు రావడంతో శుక్రవారం ఆలేరు రైల్వేస్టేషన్లో స్థానిక ఫైర్ష్టేషన్ సిబ్బంది ఆర్పివేశారు. రైలు పెంబర్తి స్టేషన్ దాటిన క్రమంలో ఒక బోగీలోని బొగ్గు నుంచి పొగలు వస్తుండడాన్ని గుర్తించిన రైలు డ్రైవరు ఆలేరు రైల్వేస్టేషన్ అధికారులకు తెలిపారు. స్టేషన్ అధికారులు స్థానిక ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించాడు. గూడ్సు రైలును మెయిన్ లైన్ లో నిలిపారు. ఫైర్ స్టేషన్ సిబ్బంది పొగలను ఆర్పివేశారు. అనంతరం రైలును గమ్య స్థానం వైపు పంపించారు. వేసవికాలంలో బొగ్గు రవాణా అవుతున్న క్రమంలో రాపిడికి గురవడంతో పొగలు వచ్చేందుకు ఆస్కరం ఉంటుందని రైల్వే, అగ్నిమాపకశాఖ అధికారులు చెప్పారు. వేసవిలో నేలబొగ్గు; మరికొన్ని రకాల సరుకులు రవాణా చేసే క్రమంలో ప్రత్యేక జాగ్రత్తలు చేపడతారని అధికారులు చెప్పారు.

## తోటి మిత్రునికి సాయం చేసిన విద్యార్థులు



*రాజాపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త*

తోటి మిత్రుడు అజయ్ తల్లి గొపగాని నాగమణి మృతి చెందడంతో 2015 16 ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితులు మనోధైర్యాన్ని అందించి ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం ఎస్ఎస్సి బ్యాచ్ 201 16 స్నేహితులు అజయ్ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి 19వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. గ్రామస్తులు స్నేహితులను అభినందించారు.

## వక్ఫ్ బోర్డు చట్ట సవరణ అమలు చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలి...



*ఆలేరు ఏప్రిల్ 25 ప్రభాతవార్త*

క్తేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో అమలు చేసిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును అమలు చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరులో వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు అమలు చేయాలి రైతన్నలకు న్యాయం చేయాలని రైతన్నలతో ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాల ఎదుట ధర్నా నిర్వహించే, వినతి పత్రం అందజేశారు. వక్ఫ్ బోర్డు ముస్లిం నాయకులకే లబ్ధి చేకూరుతుందని అన్నారు. వక్ఫ్ బోర్డు చట్ట సవరణ చేసి పేద ముస్లింలకు ఉపయోగకరంగా ప్రధాని చేశారన్నారు.పూర్వకాలం నుండి రైతులు సాగు చేస్తున్న భూమి వోక్స్ బోర్డ్ లో ఉండడంతో రైతన్నలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వోక్స్ బోర్డ్ ని రద్దు చేయడం లేదని కేవలం సవరణలు మాత్రమే జరిగిందని పేద ముస్లింలు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, నందగంగేష్, భోగ శ్రీనివాస్, వడ్డేమాన్ నరేందర్, అంకిరెడ్డి శ్రీనివాస్, తునికి దశరథ, కామిటీకారి కృష్ణ, ఐడియా శ్రీనివాస్, శంకర్, అర్చన, కళ్లెం యాదగిరి, బైరి మహేందర్ గౌడ్, శేషత్వం అమరేందర్, వడ్డేపల్లి కిషన్, మైదం రాంప్రసాద్, మిట్టపల్లి భాస్కర్, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పహల్గాం ఉగ్రదాడి అమానవీయం




ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జమ్ము కాశ్మీర్ పహల్గాం యాత్రికులపై ఉగ్రవాదులు జరిగిన పాశవిక, పైశాచిక దాడి మరణహోమం అమానవీయమని, ఈ దాడి ని భారత కమ్యూనిస్టు పార్టీ ఖండిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశం సందర్భంగా ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తూ మోనం పాటించారు అనంతరం జరిగిన సమావేశంలో గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశ పౌరులపై కాల్పులు జరిపి హత్య చేయడం అనాగరిక చర్య అని ఈ దాడిని యూత్ భారత పౌర సమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఉగ్రవాదులు కేవలం హిందువుల లక్ష ్యంగా చేసుకొని కాల్చి చంపడం దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకేనని స్పష్టమవుతుందని ఇది ముమ్మాటికి పిరికిపంద చర్య అని స్పష్టం చేశారు. ఈ దాడిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని మరి కొంతమందికి తీవ్ర గాయాలయాన్ని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగి వసుదైక కుటుంబ భావన కలిగిన భారతదేశంలో ఇటువంటి విద్వేష విభజన రాజకీయాలను దేశం ఏనాటికి అంగీకరించదని అన్నారు. పర్యటకులపై జరిగిన ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా బాధిత కుటుంబాలకు అండగా దేశ ప్రజలకు నిలబడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బాధ్యత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. మేడే ఉత్సవాలపై చర్చించారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, హనుమంతరావు, దేవర మల్లేశ్వరి, బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, ఎస్కే లత్తు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహణ

నూతనకల్.. ఏప్రిల్ 25 ప్రభాత వార్త

..అంతర్జాతీయ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఆరోగ్య అధికారి డాక్టర్ లిఖిత్ మాట్లాడుతూ మలేరియాను అంతం చేయడం మన చేతుల్లోనే ఉంటుందని దానికై ప్రతి ఒక్కరు కొన్ని జాగ్రత్తలు తప్పక పాటించాలని పేర్కొన్నారు. మలేరియా జబ్బు ఆడ అనఫిలేస్ దోమలు కుట్టడం ద్వారా మనకు వ్యాపిస్తుందని, మన ఇంటి పరిసరాలలో, నీటి స్థావరాలలో దోమలు పెరిగి రాత్రి పూట కుట్టడం జరుగుతుందని తెలిపారు. దోమ పుట్టకూడదు దోమ కుట్టకూడదు. ఈ దోమ కుట్టడం వలన ఎక్కువగా ప్లాస్మోడియా ఫల్సి పారం, ప్లాస్మోడీయం వైవాక్స్ బారిన పడడం వలన చలి జ్వరం, రోజు విడిచి రోజు జ్వరం బారిన పడతారని ప్రజలు పరిసరాల్లో నీరు నిల్వలేకుండ చూసుకోవాలని, ప్రతీ వారానికి ఒకసారి మన ఇంట్లో ఉన్న పూల కుండిలలో, టైర్లలో చిన్న చిన్న పాత్రలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలకు జాలీలు



బిగించుకోవాలని, పొడవు చేతుల చొక్కాలు ధరించాలని, తగు జాగ్రత్తలు పాటించాలని 2030వరకు ఇండియాను మలేరియా రహిత దేశంగా అవతరించేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్, పి. హెచ్. ఎన్ తారమ్మ, హెచ్ఎస్ చిన్ని, మోనిక జ్యోతి రజిని విజయ పుష్ప ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ నూతనకల్ నూతన కమిటీ ఎన్నిక

నూతనకల్.. ఏప్రిల్ 25 ప్రభాత వార్త

వాలైన్స్ క్లబ్ ఆఫ్ నూతనకల్ 2025..2026 సంవత్సరానికి గాను నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన బందు కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో సమతా పారామెడికల్ కాలేజీలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన లైన్స్ క్లబ్ సభ్యులకు, లైన్స్ క్లబ్ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా లయన్ నాగం సుధీర్ రెడ్డి, కోశాధికారిగా లయన్ బయ్యు రవీందర్, ఉపాధ్యక్షులుగా లయన్ సాదు రామకృష్ణారెడ్డి, షేక్ యాకుబ్ అలీ, జాయింట్ సెక్రటరీగా



నెంబర్ షిప్ లయన్ కోన గంగరాజు, ఎల్. సి. ఐ ఎఫ్ కో ఆర్డినర్ లయన్ ఏలేటి నారాయణరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ చైర్మన్ లయన్ సాబాది వెంకటరెడ్డి, బోర్డు ఆఫ్ డైరెక్టర్ లయన్ షేక్ నాగుల్ మీరా ఎన్నికైనారు. పరిశీలకులుగా నారాయణరెడ్డి, వెంకటరెడ్డి, నాగుల్ మీరా వ్యవహరించారు.

# ఉగ్రవాదం దేశానికి ప్రమాదకరం

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

జమ్మూ కాశ్మీర్ పహల్గాం వద్ద యాత్రికులపై ఉగ్రవాదులు చేసిన మరణ హోమం హేయమైన చర్యగా పేర్కొంటూ ఉగ్రవాదం దేశానికి ప్రమాదకరం అని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవిఎల్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉగ్రవాదం దిష్టిబొమ్మను డీమార్ట్ సెంటర్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కెవిఎల్ మాట్లాడుతూ ఉగ్రవాదం దేశానికి ప్రమాదమని ప్రపంచ దేశాలన్నీ కలిసి ఐక్యంగా ప్రవాదాన్ని నిర్మూలించాలని ప్రపంచ శాంతి, ప్రగతి ,కొరకు కృషి చేయాల్సిందేనని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న స్వాతంత్ర ఫలాలు దేశంలో అందరికీ దక్కాలని దేశ సార్వభౌమాధికారాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకిక వాదం రక్షి ంచుకోవాలి అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాశ్మీర్లో పహల్గాం వద్ద జరిగిన దాడిలో 26 మంది అమాయకులు, ప్రయాణికులు చనిపోగా 12 మంది గాయ తీవ్రంగా గాయపడ్డారని వీరి మరణాలకు కారణమైన ఉగ్రవాదం కారణాలను ను తెలుసుకొని దానిని కూకటి వేళ్ళతో పెకిలించి వేయాలి అన్నారు. దేశంలో ప్రజా సంస్కృతి వెల్లి విరియాలనీ, సహనం ,దేశభక్తి మతసామరస్యం దేశ ప్రగతికి పునాదులు వేస్తాయని అన్నారు. ఉగ్రవాదాన్ని నిరక్ష ్యం చేయకూడదని,




ఈ దాడిలో మరణించిన వారికి, గాయాల పాలైన వారికి వారి కుటుంబాలకు పరిహారం చెల్లించాలని ఆదుకోవాలని అన్నారు. ఉగ్రవాదం కన్నా మానవత్వం గొప్పదని, మనిషి మానవత్వంతో జీవించాలని ప్రగతిని కాంక్షి ంచాలని అన్నారు. ప్రపంచ శాంతి గురించి, మానవ హక్కుల గురించి పోరాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు తొగటి మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటి రాము జిల్లా కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు జిల్లా నాయకురాలు దేవర మల్లేశ్వరి, దేశ గాని హేమలత, జిల్లా నాయకులు పెండ్ర కృష్ణ, తాళ్ల సైదులు, నాగరాజు, పెండ్ర నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



# రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతులను పొందాలి

### పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి.

నూతనకల్.. ఏప్రిల్ 25 ప్రభాతవార్త..



రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని పిఏసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బక్క హేమ్లాతండా గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు తాలు, చెత్తాచెదారం, మట్టి పెల్లలు లేకుండా ధాన్యాన్ని శుభ్రం చేసి కేంద్రానికి తీసుకువస్తే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏ గ్రేడ్ రూ. 2320, సాధారణకు రూ. 2300ను పొందవచ్చుఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష ్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్ సాయి ప్రసాద్, సెర్ప్ సీసీ సూరారపు సరస్వతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు దామోదర్ నాయక్, లకుపతి, పాతులోతూ వీరన్న, జి. వెంకన్న, బాల్షింగ్, జలంధర్ నాయక్, పి బాల్య, పంతుల, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జైలు శిక్ష, జరిమానా

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

ఆత్మకూరు మండల పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసు తనిఖీల్లో పట్టుబడిన 13 మంది వ్యక్తులను సూర్యాపేట రెండవ తరగతి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు నందు హాజరుపరచగా వీరిలో ఒక వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష మరియు 2000 రూపాయల జరిమానా విధించారు. మిగిలిన 12 మంది వ్యక్తులకు జరిమానా విధించడం జరిగినది. ఈ మేరకు న్యాయమూర్తి రమణ తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ నరసింహ తెలిపారు. సూర్యాపేట పట్టణంలో సూర్యాపేట ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 6గురు వ్యక్తులను పట్టుబడి చేసి శుక్రవారం రెండవ తరగతి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు నందు హాజరుపరచగా వీరిలో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష, 2000 రూపాయల జరిమానా విధించడం జరిగిందని మిగిలిన 5 గురికి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. జైలు శిక్ష పడ్డ ఇద్దరు వ్యక్తులను సూర్యాపేట సబ్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

# మోరీలు తీశారు వదిలేశారు.

తిరుమలగిరి ఏప్రిల్ 25 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండల కేంద్రంలో నేషనల్ హైవే లో జరుగుతున్న పనులు ఆలస్యం అవుతున్నాయి ఎక్స్ రోడ్ సమీపాన మోత్కూర్ రోడ్డుకు 9 నెలలుగా మోరీలు తీసి ఇప్పటివరకు బోరీలు చేయక వదిలివేయడంతో ప్రయా ణికులకు మరియు ఇంటి యజవ ానులకు ఇబ్బందులు ఎదుర్కొ ంటు న్నారు స్థానికులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న రేపు చేస్తాం మాపు చేస్తామంటూ నెలలు గడిపిస్తున్నారు స్థానిక ప్రజలు ఈ మూరీలు చేయకపోవడంతో ఎవరికి చెప్పాలో ఏమి చేయాలో తోచక అయోమయం స్థితిలో ఉన్నారు. ఇదేమిటని అడిగితే ఇది ఇలాగనే ఉంటది అని కాంట్రాక్టు కింద పనిచేసే సిబ్బంది దురుసు సమాధానం చెప్పుకుంటూ వెళ్ళిపోతున్నారు . ఇప్పటికైనా మున్సిపాలిటీ వారైనా చొరవ తీసుకొని త్వరగా ఈ పూరీలు పూర్తిచేస్తే బాగుంటుందని ప్రజలు చెప్తున్నారు ఇదే కాకుండా ఈ మూరీలు తీయడం వల్ల పైపులైన్లు పలిగి నీళ్ల రాక ఇబ్బందులు ఎదురవుతున్నాయని త్వరగా మోరీలు తీసి పూర్తిగా పైపులైను మరమ్మతులు చేసి నల్లా నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ ప్రజలు జిల్లా అధికారులను కోరుతున్నారు.




# ఉగ్ర దాడికి నిరసన విధులను బహిష్కరించిన న్యాయవాదులు

*చౌటుప్పల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త*

జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా శుక్రవారం చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతి ఆధ్వర్యంలో ప్రతినిధులు నిరన కార్యక్రమాన్ని నిర్వహించారు. కోర్టు విధులను బహిష్కరించి బార్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఉగ్ర దాడిని ఖండించారు. చనిపోయిన పర్యాటకు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. రెండు నిమిషాల పాటు మౌనం నపాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రాపోలు వేణు, జాయింట్ సెక్రటరీ పల్లె స్వాతి, కోశాధికారి జెల్లా రమేష్, బ్రైబరీ సెక్రటరీ జక్కర్తి శేఖర్, మహిళా ప్రతినిధి నకిరేకంటి జ్యోతి,



కార్యవర్గ సభ్యులు మహ్మద్ ఖయ్యూం పాషా, మాజీ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్, తాడూరి పరేమస్, సీనియర్ నాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, మక్తాల నర్సింహా, పాల పరమేష్, చామట్ల జంగయ్య, గర్దాసు రాఘవేంద్ర, పిట్టల భరత్‌కుమార్ తదితరులున్నారు.

# బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు ఖయ్యూంకు సత్కారం

*చౌటుప్పల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త*



ఇటీవల జరిగిన చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన మహ్మద్ ఖయ్యూం పాషాను చౌటుప్పల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యారకమంలో మాజీ కౌన్సిలర్లు గోపగోని ల్మోణ్, దండ అరుణ్‌కుమార్, పంతంగి మాజీ సర్పంచు బాతరాజు సత్యం, చౌటుప్పల్ మేజర్ పంచాయతీ మాజీ ఉప సర్పంచు అన్నెమోని గోవిందరాజు, ఉష్కాగుల రమేష్, మొగుదాల రాకేష్, బత్తుల వికాస్ తదితరులున్నారు.

# పహాల్గాంలో హిందూ పర్యాటకుపై ఉగ్రవాదుల దాడులు సరికాదు



*చౌటుప్పల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త*

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం విహార యాత్రలో భారతీయ హిందూ పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదతులు అతి కిరాతంగా కాల్చి చంపడం హేయమైన చర్య అని, ప్రతి భారతీయుడు, హిందువు సంఘటితం అయి తీవ్రవాదులను ఏరివేయాలని పలువురు విహెచ్‌పి, భజరంగ్‌దళ్, బిజెపి నాయకులు అన్నారు. పెహాల్గాంలో తీవ్రవాదుల దాడిని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నుంచి ఆర్టీసి బస్టాండ్ వరకు కొవ్వొత్తులను చేతబూని ఉగ్రవాద దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద ఉగ్రవాద దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ కబర్దార్.. కబర్దార్ అంటూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్నిభజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీకి పలువురు బిజెపి నాయకులు




సంఘీభావం తెలిపారు.

## కిరాణా అసోసియేషన్ ఆధ్వర్యంలో..

పహల్గాం ఉద్రవాదుల దాడులను నిరసిస్తూ శుక్రవారం రాత్రి చౌటుప్పల్ కిరాణా అసోసియేషన్ ఆధ్వర్యంలో అమరులైన వారికి నివాళ్లు అర్పిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఆర్టీసి బస్టాండ్ వద్ద ఉద్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాంశెట్టి వెంకటేశ్వర్లు లింగాల లింగస్వామిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వీసం చంద్రారెడ్డి, కాంశెట్టి చంద్రశేఖర్, తేలుకుంట్ల శ్రీనివాస్, వూర కృష్ణమూర్తి, ఉప్పల కృష్ణ, గుండ్ల యాదగిరి, బోనగిరి శ్రీనివాస్, సముద్రాల శ్రీను, రాంబాబు, చల్లా మహేందర్‌రెడ్డి, వీసం సురేందర్‌రెడ్డి, వెంకటేశం, వెంకన్న, వినోద్, శివ తదితరులున్నారు.

# దిమ్మ కూల్చివేతపై ఐఎన్‌టియుసి నాయకుల నిరసనలు

*చౌటుప్పల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని ఇండస్ట్రీయల్ పార్కులో ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్‌పోర్టు యూనియన్ జెండా దిమ్మె, కమ్మల గుడిసెను కూల్చివూసిన ఇండస్ట్రీయల్ పార్కు యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు బోయ రామచంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం పార్కు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య, బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జంగయ్య, మండల నాయకులు చామట్ల శ్రీనివాస్, మహ్మద్ చాంద్‌పాషా, దౌడి యాదగిరి తదితరులున్నారు.

# ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల పథంకం దోహదం

## మండల ప్రత్యేక అధికారి జయశ్రీ

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతాల్లో ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం ఎంతగానో దోహదపడుతుందని మండల ప్రత్యేక అధికారి బి.జయశ్రీ అన్నారు. మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన కోతులాపురం, మహ్మదాబాద్ గ్రామల్లో ఆమె శుక్రవారం పర్యటించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కోసం జరుగుతున్న సర్వేను పరిశీలించారు. పైలెట్ గ్రామంగా ఎంపికైన కోతులాపురంలో 24 ఇండ్లు మంజూరు అయ్యాయని, ఇందులో 15 గృహాల నిర్మాణాలు ప్రారంభమయ్యాయన్నారు. ఇంకా మొదలు పెట్టని లబ్దిదారులతో సమీక్షించి



త్వరగా నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. మహ్మదాబాద్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక సర్వేలో ఆమె పాల్గొన్నారు. లబ్దిదారుల ఎంపిక ఏ విధంగా చేపట్టాలో అధికారులకు సూచించారు. ఆర్థిక స్తోమత లేని వారు సమభావన సంఘాల ద్వారా రుణాలను తీసుకుని సకాలంలో లబ్దిదారులు ఇండ్లు పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు.

# పహల్గామా ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

## అఖిల పక్షాల నేతలు డిమాండ్

*భువనగిరి,ఏప్రిల్ 25 ప్రభాతవార్త:*

కాశ్మీర్ లోని పహాల్గామాలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులను మేధావులు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని, దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షి ంచాలని యాదాద్రి భువనగిరి జిల్లా ముస్లిం సంఘాల నాయకులు, అఖిల పార్టీ ల నాయకులు డిమాండ్ చేశారు.పట్టణం లోని స్థానిక ప్రిన్స్ చౌరస్తాలో,ఉగ్రదాడి నిరసిస్తూ నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం క్యాండిల్ మార్చ్ ర్యాలీ ప్రిన్స్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది.ఈ సందర్భంగా ఇస్లాహుల్ ముస్లిమీన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ ఎం. ఏ రహీం, మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్,మైనారిటీ నాయకులు ఎండీ రఫీయొద్దీన్,గౌరీ మాట్లా డుతూదేశంలో శాంతి భద్రతలు, కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వం నిరక్ష ్యంగా వ్యవ హరించడం వల్ల 23 మంది పర్యాటకులు తమ ప్రాణాలు కోల్పోయారని,గతంలో కులువామా ఘటన జరిగిన సందర్భంగా అనేక కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు పాటిస్తున్నామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం దాడి జరిగిన తర్వాత,అత్యవసర సమా వేశాలుజరపడంవిడ్డూరమన్నారు.వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను కఠినంగా శిక్షి ంచి ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమర వీరుల,కుటుంబాలను ఆదుకో వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లోకాంగ్రెస్ పార్టీ,పీసీసీ కార్యదర్శి ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు,,గ్రంథాలయం చైర్మన్ అవేస్ చిస్తీ,మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహా ,మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఎండీ రఫీయొద్దీన్ గౌరీ,మైనారిటీ నాయకులు ఎండీ ఇస్తియాక్ అహ్మద్, సాజిద్,నజీర్,ఇమ్రాన్,ఇక్బాల్ చౌదరీ,గోదాం షరీఫ్ భాయ్,మోలానా ఫెరోజ్,ఇమాద్ హష్మీఎండీ సిరాజ్,ఎండీ జలీల్, యూనుస్,ఎండీ సలవొద్దీన్ ,ఎండీ .శానూర్ తదితరులు పాల్గొన్నారు.



## భూభారతి చట్టంతో రైతుల భూములకు భద్రత

.వేములపల్లి, ఏప్రిల్ 25ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గం లోని,వేములపల్లి మండలం లో నిర్వహించిన భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.చట్టంలోని సెక్షన్లు,వాటి వివరాలను రైతులకు వివరించారు.ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ధరణి స్థానంలో కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పి, కేవలం ఏడాది కాలంలోనే ఖిభూభారతిఖి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు..గతంలోని బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధరణి వ్యవస్థ వల్ల ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని అన్నారు..రైతులకు న్యాయం జరగలేదన్నారు.ధరణి ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని, ఇప్పుడు భూభారతితో అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు..కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు రైతుల సంక్షేమమే లక్ష ్యంగా పనిచేస్తుందన్నారు... ప్రతీ గ్రామానికి రెవెన్యూ అధికారులు నేరుగా వచ్చి భూ సమస్యలను పరిష్కరించు కోవాలని తెలిపారు.

## దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

**బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ**



మిర్యాలగూడ ఏప్రిల్ 25 ప్రభాతవార్త

కాశ్మీర్ పెహల్ గామ్ వద్ద పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులతో పాటు... ఈ చర్యకు కుట్ర చేసిన వారిని కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షి ంచాలని బీఆర్ఎస్ యువ నేత నల్లమోతు సిద్ధార్థ డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన వారికి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ శుక్రవారం రాత్రి 6 వ వార్డు ఇందిరమ్మ కాలనీలో వార్డు మాజీ కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రపంచ దేశాలన్నీ ఆర్థిక, పారిశ్రామిక, ఇతర రంగాల్లో అభివృద్ధికి పాటుపడుతుంటే... మరోవైపు పాకిస్తాన్ వంటి ఉగ్ర మూలాలు ఉన్న దేశం మారణ హోమం సృష్టిస్తుందన్నారు. దేశంలోకి అక్రమ చొరబాటుదారులను తరిమికొట్టి ఉగ్రవాదులను ప్రోత్సహించే సంస్థలను నిషేధించాలని కోరారు. ప్రజలు తమ వంతు బాధ్యతగా ప్రభుత్వాలకు సహకరిస్తూ దేశ రక్షణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మురళి చారి, నాగేశ్వరరావు, నాగరాజు, రామాచారి, రాజు, ఇక్బాల్, అలీం, యాదగిరి రాజు, గౌతమ్, ధనలక్ష్మి ్మ, ఆదిలక్షి ్మ, దుర్గ, పుష్ప, అనంతమ్మ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నేలకొండపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:

కోనాయిగూడెం గ్రామం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని 20 ఏళ్ళ యువకుడు మృతి చెందాడు. రాజేశ్వరపురం నుంచి సదరు యువకుడు బైక్ పై నేలకొండపల్లి వైపుకు వస్తుండగా కోనాయిగూడెం గ్రామం వద్ద రోడ్డుప్రక్కన ఆగివున్న టిప్పర్ లారీని బలంగా ఢీకొట్టడంతో ఈప్రమాదం జరిగింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే నేలకొండపల్లి పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకుని విచారణ జరుపుతున్నారు.

## శివదాస్ గురు స్వామి మృతి అయ్యప్ప భక్తులకు తీరని లోటు

బీబీనగర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:



అయ్యప్ప భక్తుడు శివదాస్ గురు స్వామి ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం మండల కేంద్రంలోని పిఆర్ జి ఫంక్షన్ హాల్ లో బీబీనగర్ శివాలయం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో మండల వ్యాప్తంగా అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కోసం మోనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. గత యాభై సంవత్సరాలుగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, గురుస్వాములు కాసుల సత్యనారాయణ గౌడ్, బండారు ఆగమయ్య గౌడ్, వన్నల రమేష్, కాసులు సత్యనారాయణ, సుగ్రీవ చారి, రాగిరు శ్యామ్, దుడక రమేష్, కాసులు మహేష్, జిల్కాపల్లి బస్వయ్య, తాళ్ల జంగయ్య, ఆవుల శ్రీను, రాళ్ళబండి వెంకటేష్, తంతరపల్లి అంజయ్య, పంజాల శంకర్, పూర్ణాచారి, బాబు గురుస్వామి, దొంతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, నెల్లుట్ల బాలకృష్ణ, బాల్ రెడ్డి, శ్రీధర్, భూపాల్ రెడ్డి, వేణు, గణేశ్, ఆంజనేయులు, శివాలయం సన్నిధానం స్వాములు, వివిధ గ్రామాల అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## పహాల్గాం ఉగ్ర దాడిని నిరసిస్తూ న్యాయవాదుల విధుల బహిష్కరణ

రామన్నపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



పహాల్గంలో ఉగ్రమూకలు చేసిన మారణ కాండపై రామన్నపేట బార్ అసోసియేషన్ తీవ్రమైన నిరసన వ్యక్తం చేస్తూ మృతుల మరణం పట్ల సంతాపం తెలియజేస్తూ శుక్రవారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.ఏ మజీద్ , సీనియర్ న్యాయవాది కంపాటి యాదగిరి మాట్లాడుతూ జరిగిన ఘోరం చాలా అమానవీయమైనదిని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి దేశ నాయకులు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా యావత్ దేశం ముక్త కంఠం తో ఏకీభవించాలి అని తెలియజేశారు . దేశ సమైక్యత కు భంగం కలిగించే ఉగ్ర మూకలను కూకటి వేళ్ళతో పెకిలించి వేయాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ నకిర్నేకటి మొగులయ్య, ఉపాధ్యక్షులు యదాసు యాదయ్య , సీనియర్ న్యాయవాదులు యాపాల క్రిష్టా రెడ్డి ,జింకల ప్రభాకర్ , కెమ రామదాసు , బాసరాజు అశోక్ కుమార్ ,జగతయ్య , దినేష్ ,శ్రీశైలం , సంగిశెట్ట బాలరాజు ,సుక్క శ్రవణ్ కుమార్ ,మామిడి వెంకట రెడ్డి ,సత్తయ్య ,కునూరు శ్రీనివాస్ , కందగట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

కూసుమంచి, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త)

: భూసార పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి వాణి అన్నారు. శుక్రవారం గైగొల్లపల్లి గ్రామంలో వ్యవసాయశాఖ, డిజిటల్ గ్రీన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో భూసార ఆవస్యకతను గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఏవో మాట్లాడుతూ రైతులంతా తమ భూముల పోషకవిలువలు తెలుసుకోవాలంటే భూసార పరీక్షలతోనే సాధ్యమన్నారు. భూసార పరీక్షల అనంతరం భూమిలో ఏమిలోపం ఉందో ఆ మిశ్రమాన్ని అందించాలని కోరారు. ప్రతి రెండు, మూడు సంవత్సరాలకొకసారి భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు. తెలిపారు. సాయిరాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బహిరంగ సభ విజయవంతం చేయాలి

**మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**

కూసుమంచి, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త)



: బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలం మంగలితండా, ఈశ్వరమాదారం, రాజుపేటబజార్ గ్రామాలలో నూతనంగా నిర్మించిన పార్టీ జెండా గద్దెలను ఎమ్మెల్సీ తాతామధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కందాళ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో నిర్వహించబడుతున్న పార్టీ 25వసంతాల వేడుక బహిరంగ సభను ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 27న ఎల్కతుర్తిలో జరిగే సభకు గ్రామాలనుంచి భారీ ఎత్తున జనం తరలిరావాలని పిలుపునిచ్చారు. భారీ జన సమీకరణ జరిగేలా గ్రామ అధ్యక్షులు బాధ్యత తీసుకుని జనాన్ని తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్యనాయకులు తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తరుగు పేరుతో నిలువ దోపిడీ

కూసుమంచి, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త) :

పాలేరు నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మిల్లర్లు రక రకాలుగా కొర్రీలు పెడుతూ, ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకవస్తే, మిల్లర్లు అధికారులతో కుమ్మక్కై క్వింటాకు ఐదు నుండి ఏడు కేజీల తరుగు తీస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ఓప్రకటనలో ఆయన పలు అంశాలు ప్రస్తావించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం కొనుగోలు లో మిల్లర్ల పెత్తనం చెలాయిస్తూ రైతులను నూకల పేరుతో ఇష్టం వచ్చినట్టు తరుగు తీస్తూ ఉండటంతో రైతుల కంట్లో కన్నీరు చూడవలసి వస్తుందని విచారం వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే ట్రక్కు షీట్ అందచేయవలసి ఉన్నప్పటికీ, అధికారులు దీనికి విరుద్ధంగా మిల్లర్లు చేతిలో పెడుతున్నారని తెలిపారు. దీనినే అదునుగా భావించిన మిల్లర్లు నిలువు దోపిడి చేయటంతో రైతుల పాలిట శాపంగా మారుతోందని దుయ్యబట్టారు. కాటాలు పూర్తి కాగానే ట్రక్కు షీట్ ఒక్క రైతుకు ఇవ్వడం లేదు. హమాలీ ఖర్చు కూడా రైతుల నుంచి వసూలు చేస్తూ, వాటిని రైతుల ఖాతాలో జమ చేయకుండా మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటి అయినా జిల్లా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను వ్యతిరేకించండి.

సత్తుపల్లి ఏప్రిల్ 25 ((ప్రభాతవార్త) :

కార్మికులను రెగ్యులరైజేషన్ చేయాలని సమాన పనికి సమాన వేతనంకై ఉద్యోగ సామాజిక భద్రతకే జీవించడానికి సరిపడే లివింగ్ వేతనాల పిఎం ఈఎస్ఐ సంక్షేమ బోర్డులకి పోరాడాలని 139 వ మేడే కార్మిక వాడన వీధి వీధిన అరుణ పథకాలు ఎగురవేయాలని ప్రగతిశీల అమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మేడే పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ) జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా ఆమోదించి అమలు చేయాలన్నారు. కార్మికులను కట్టు బానిసగా మార్చబోతున్నారని, ట్రేడ్ యూనియన్ హక్కులైన సమ్మె వేతనాల గురించి వ్యాసాలు లేకుండా చేయడం అధిక పని గంటలు నీమీద కాలపరిమితి గల ఎంప్లాయిమెంట్ ఉండే విధంగా నిబంధనలు పరిశ్రమలు మూసివేత కార్మికుల తొలగింపు సులభతర అవకాశాలను కోడ్స్ లో పొందుపరిచారని కోరారు. విధానాలను తిప్పుకొట్టే విధంగా మేడే విస్తృత స్థాయిలో నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ వాసం శ్రీను బట్ట వెంకన్న కొత్తపల్లి అంజన్ రావు, కృష్ణ, అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యా బోధన చేయాలి అసమానతల తొలగింపుకు విద్య దోహదం

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త,నడిగూడెం,(సూర్యాపేట




)ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా భోదించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో కోదాడ నియోజకవర్గం పరిధిలోని కోదాడ, మునగాల, నడిగూడెం, అనంతగిరి, చిలుకూరు మండలాలకి చెందిన ఎం ఈ ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో ఫౌండేషన్ లీటరసీ న్యూమరసీ (ఎఫ్ ఎల్ యన్ ) పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చక్కగా చదువు చెప్తామని విద్యార్థుల్లో నమ్మకం కల్గించి వచ్చే విద్యా సంవత్సరంకి ఎక్కువ మంది విద్యార్థులు నమోదు అయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ప్రతి రోజు విద్యార్థులకి తెలుగు రాయటం, చదవటం నేర్పించెందుకు ఉపాధ్యాయులు సమయం కేటాయించాలని సూచించారు.మొదటగా సులభమైన పదాలు నేర్పి తదుపరి కఠినమైన పదాలు నేర్పాలని అర్థం కానీ విద్యార్థులకి వీడియోల ద్వారా తెలుగు, హిందీ భాషలు నేర్పించాలని తెలిపారు. కోదాడ నియోజకవర్గంలో కొన్ని మండలాలలోని పాఠశాలలో మెరుగైన ఫలితాలు ఉన్నాయని, మిగతా పాఠశాల లో కూడ మెరుగైన ఫలితాలు సాదించాలి అని, దాని కొరకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.ఉపాధ్యాయులు భాద్యతగా ఉంటూ గత సంవత్సరం లో జరిగిన వైఫల్యాలు సరిచేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రాథమిక పాఠశాలలో తెలుగు భాష రాయటం, చదవటం అలాగే ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ లో కనీస సామర్థ్యాలు, అలాగే జడ్పి ఉన్నత పాఠశాలలో ఎల్ టి ఐ మొదటి 60 రోజులలో నేర్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.విద్యార్థులకి నేర్పించే పద్ధతులు మారినాయి కానీ ఫలితాలు రావటం లేదని ఇక నుండి మండల స్థాయి లో, జిల్లా స్థాయి లో ఎఫ్ ఎల్ ఎన్ పై సమీక్షలు నిర్వహిస్తామని ప్రతి పరీక్షకి విద్యార్థుల చదువులో పురోగతి ఉండాలని తెలిపారు.ఇక నుండి ప్రతి సంవత్సరం మంచి గా చదివిన విద్యార్థులకి, మంచి ప్రదర్శన చూపెట్టిన ఉపాధ్యాయులకి మండల స్థాయి లో ఒక బహుమతి, జిల్లా స్థాయి లో 3 బహుమతులు అందజేస్తామని తెలిపారు.ప్రతి వారం వీక్లీ సెల్ఫ్ అసెస్ మెంట్ లో వెనకబడిన విద్యార్థులు ఎలా మెరుగుపర్చాలో అలోచించి మంచి సంకల్పంతో పని చేసి ఆలోచనలను ఆచరించేలా ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఎఫ్ ఎల్ ఎన్ పై 60 రోజుల కార్యాచరణ లో భాగంగా బృందాలు ఏర్పాటు చేసి పేపర్లు తయారు చేసి ఆగస్టు 15 లోపు అందరికి కనీస సామర్థ్యాలు నేర్పించి జిల్లాలో తెలుగు రాయటం, చదవటం రాని వారు ఉండవద్దు అని, వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి డిజిటల్ క్లాస్ లు నిర్వహించి అర్ధం అయ్యేలా భోదించాలని తెలిపారు.మంచి ప్రదర్శన చూపెట్టిన విద్యార్థులకి పెన్నులు, పుస్తకాలు ఇచ్చి అభినందించాలని అన్నారు.విద్యార్థుల పట్ల టీచర్లు స్నేహ పూర్వకంగా ఉంటూ కనీస సామర్థ్యాలు నేర్పాలని ఎం ఈ ఓ లు,కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు విద్యార్థులవారీగా, పాఠశాల వారీగా పరిశీలించాలని తెలిపారు.ఇప్పటి నుండి ఉపాధ్యాయులు విధుల పట్ల నిరక్ష ్యం వహించకుండా అందరు ప్రతి విద్యార్థివి అసెస్ మెంట్ రిపోర్ట్, వార్షిక పరీక్షల రిపోర్ట్, విద్యార్థుల పని తీరు, తెలుగు ఇంగ్లీష్, గణితంలో కనీస సామర్థ్యాలు, ఎఫ్ ఎల్ ఎన్ అలాగే వార్షిక పరీక్షలు పై రిమార్కులు,విద్యా సంవత్సరం లో విద్యార్థులు ఉపాధ్యాయులు చేపట్టిన మంచి కార్యాచరణ, వెనకబడిన విద్యార్థుల జాబితా రూపొందించి వారిని ఎలా మెరుగుపర్చాలనే ప్రణాళికలు సిద్ధం చేసి హెడ్ మాస్టర్ కి అప్పగిస్తే హెడ్ మాస్టర్ పాఠశాల మొత్తం నివేదిక మండల విద్యాధికారికి సమర్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని తీవ్రంగా పరిగణించి విద్యార్థుల సంఖ్య పెంచాలని, పాఠశాల లో చేరిన వారికి మెరుగైన విద్యా భోదించాలని అన్నారు.ఈ సమావేశంలో డిఈఓ ఆశోక్, క్వాలిటీ కో ఆర్డినేటర్ జనార్దన్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, ఇంక్లూజివ్ కో ఆర్డినేటర్ రాంబాబు, జనరల్ ఈక్వలిటీ కో ఆర్డినేటర్ పూలమ్మ, ఎం ఈ ఓ లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు

## నేరాలకు పాల్పడితే శిక్షలు తప్పవు

### ఎస్పీ. నరసింహ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



మోతే పోలీసు స్టేషన్ పరిధిలో 2021 సంవత్సరంలో మూఢనమ్మకాలకు పోయి కన్న కూతురిని నరబలి ఇచ్చిన కేసులో సూర్యాపేట జిల్లా మొదటి అదనపు సెషన్స్ కోర్టు నేరానికి పాల్పడిన తల్లికి ఉరి శిక్ష విధిస్తూ ఈనెల 11 వ తేదిన ఉత్తర్వులు ఇవ్వడం జరిగినది. ఈకేసులో బాధితుల తరపున కేసు వాదనలు వినిపించిన జిల్లా మొదటి అదనపు సెషన్స్ న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్ ను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం లో జిల్లా ఎస్పి నరసింహ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో పోలీస్ శాఖ సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యమైన దర్యాప్తును కొనసాగిస్తుంది, జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ నందు కోర్టు డ్యూటీ పోలీస్ అధికారి విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ కోర్టులతో సమన్వయంతో పని చేస్తున్నారు. బాధితులను, సాక్షులను, నిందితులను సకాలంలో కోర్టులో హాజరుపరిస్తున్నా మనీ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం క్రైమ్ రికార్డ్ బ్యూరో నుండి కోర్టులలో ఉన్న కేసుల స్థితిగతులను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాము అన్నారు. నేరాల్లో పక్కా ఆధారాలు సేకరించి రికార్డ్స్ నందు నమోదు చేసి కేసుల దర్యాప్తులో జోడిస్తున్నామని తెలిపారు.పోలీసు వేగవంతమైన చర్యలతో వివిధ నేరాల్లో నేరాలకు పాల్పడ్డ వారికి త్వరగా శిక్షలు అమలు అయ్యేలా పనిచేస్తున్నాము, గత కొంతకాలంగా శిక్షల శాతం పెరిగినది అని జిల్లా ఎస్పీ తెలిపారు. బాధితులు ఎవరైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీసులకు పిర్యాదు చేయాలి, చట్టపరిదిలో నడుచుకోవాలి, చట్టంపై నమ్మకం కలిగి ఉండాలి అని కోరారు, చట్టాన్ని ఉల్లంఘిస్తూ నేరాలకు పాల్పడితే ఏనాటికైనా శిక్షలు తప్పవు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు పోలీస్ లైజన్ అధికారి హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

# అర్హులైన పేదలందరికి ఇందరమ్మ ఇండ్లు

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

మిర్యాలగూడ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో అర్హులైన వారందరికి ఇల్లు నిర్మిస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం గ్రామంలో మాజీ ఎంపిటిసి అవుల రజితదేవేందర్‌రెడ్డి సహకారంతో ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్,తహశీల్దార్ హరిబాబుతో కలిసి 60మందికి పట్టా సర్టిఫికెట్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేద బడుగు, బలహీనవర్గాల వారికి సొంతింటి కల సాకారంచేసేందుకు 1997లో సర్వే నెంబర్ 437లో భూ సేకరణ ద్వారా సేకరించిన య 4.37 గుంటల ఇంటి స్థలాలను అర్హులైన పేదలందరికి పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ పథకంలో అర్హులైన లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలన్నారు.ఇంటి స్థలాల పంపిణీలు లాటరీ పద్దతిలో లబ్దిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలలో అర్హులందరికి సంక్షేమ పథకాలు



అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషగిరిశర్మ, డిటి రజినికాంత్, ఎఇ విజయలక్ష్మి, అర్ఐ ఠాగూర్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ పాతకోటి మంగమ్మసైదులు,మాజీ ఉపసర్పంచ్ శాంతాశ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు గంధం బాల సైదులు, మాతంగి రవి, నర్సింహ్మాచారి, మట్టపల్లి సైదులు,మట్టారెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంధం వెంకన్న, మత్స్యశాఖ చైర్మన్ పాతకోటి వెంకటయ్య, కుర్ర లింగరాజు, గంధం లింగయ్య, వినోద్, సతీష్, మండల నాయకులు పాతకోటి సుధాకర్, సారెడ్డి శంకర్‌రెడ్డి, యరడ్ల వెంకట్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు టంగుటూరి శ్రీనివాస్, బంటు సైదులుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి ప్రజలకు పట్టిన దరిద్రం

అడ్డగూడూరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:



ధరణి పోర్టల్ ప్రజలకు పట్టిన దారిద్రమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ హనుమంతరావు కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణిలో ఉన్నంత దౌర్భాగ్యం నైజాం సర్కార్ పెట్టిన రెవెన్యూ చట్టంలో కూడా లేదన్నారు. నైజాం రెవెన్యూ చట్టాన్ని తొలగించి పేదల భూములు దండుకోవడానికి కెసిఆర్ ధరణిని ప్రవేశపెట్టారని అన్నారు. రైతుల ఇబ్బందులు తొలగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సుదీర్ఘ విశ్లేషణ జరిపి భూభారతి ప్రవేశపెట్టారని తెలిపారు. గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించి రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, నాయకులు జోజి, సోమిరెడ్డి, చిరంజీవి, విద్యాసాగర్, సోమన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా రాజు యువ వికాస్ పథకాన్ని చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు

భువనగిరి ,ఏప్రిల్ 25 ప్రభాతవార్త

: రాజీవ్ యువ వికాస పథకాన్ని సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం..హనుమంతరావు. ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్లో రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై బ్యాంకర్లతో కలసి జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.రాజీవ్ యువ వికాసం పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం లక్ష ్యంగా పెట్టుకోవాలన్నారు. జిల్లాలో బ్యా ంకు లింకేజీ ద్వారా 7042 యూనిట్లకు రూ. 113.33 కోట్లుసబి ్సడీగాకేటా యుంచామన్నారు. దీనితో పాటు రూ. 34.75 కోట్లు బ్యాంకు రుణాల రూపంలో లబ్ధిద ారులకు అందించనున్నామని తెలిపారు.సం బంధిత శాఖల సమన ్వయంతో అర్హులైన లబ్ధిదారులను సకాలంలో గుర్తించి, పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను



ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్యామ్ సుందర్, బిసి సంక్షేమం, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారి యాదయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివరామకృష్ణ బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.